వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 173 విశాఖపట్నం, 21 ఏప్రియల్ 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విశాఖ రాజధానికి మీరు అనుకూలమా? ప్రతికూలమా? : అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ రాజధానికి మీరు అనుకూలమా? ప్రతికూలమా? తేల్చి చెప్పాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడుని, ఈ అంశంపై పదే పదే మాట్లాడుతున్న ఆ పార్టీ నాయకులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సూటిగా ప్రశ్నించారు. గురువారం ఆయన విశాఖ ఎయిర్ పోర్ట్ లో తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విశాఖ నుంచి పరిపాలన సాగిస్తారని స్పష్టం చేశారు. బుధవారం మూలపాడు పోర్టు శంకుస్థాపన సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ నుంచి విశాఖలోనే కాపురం ఉంటామని చెప్పడాన్ని ప్రతిపక్షాలు రకరకాలుగా వక్రీకరిస్తున్నాయని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటన పొలిటికల్ డైవర్షన్ కోసమని, ప్రజలను మభ్య పెట్టడానికేనని చంద్రబాబు, ఆ పార్టీ నాయకులు చేస్తున్న విమర్శలను అమర్నాథ్ తిప్పి కొట్టారు. విశాఖ రాజధానికి తెలుగుదేశం పార్టీ అనుకూలమా? వ్యతిరేకమా? అంశంపై స్పష్టత ఇచ్చిన తర్వాతే దీనిపై మాట్లాడాలని అప్పటివరకు ఈ అంశంపై మాట్లాడొద్దు అని మంత్రి అమర్నాథ్ ప్రతిపక్ష నాయకులను హెచ్చరించారు.

శ్రీకాకుళం జిల్లాలో అచ్చంనాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారని, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇంతటి అభివృద్ధి ఎప్పుడైనా చేశారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాలో 1500 కోట్ల రూపాయలతో మూడు మెడికల్ కాలేజీలు, ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 3500 కోట్ల రూపాయలతో భోగాపురం టర్నేషనల్ ఎయిర్పోర్ట్ నిర్మాణాన్ని చేపడుతున్నామని, తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడైనా వీటిపై దృష్టి పెట్టిందా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. అదేవిధంగా విశాఖ నగరాన్ని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ముఖ్యమంత్రి ఎక్కడి నుంచైనా పాలన సాగించవచ్చని దీనికి ఏ వ్యవస్థ, ఏ రాజకీయ పార్టీ అడ్డు చెప్పలేదని అమర్నాథ్ స్పష్టం చేశారు సెప్టెంబర్ నుంచి జగన్మోహన్ రెడ్డి విశాఖ నుంచే పాలన సాగిస్తారని, అధికార యంత్రాంగం కూడా ఇక్కడికి వస్తుందని, ఇందులో చంద్రబాబు నాయుడుకి కానీ,ఆ పార్టీ నాయకులకు కానీ, ప్రజలకు కానీ ఎటువంటి అనుమానం అవసరం లేదని, రాష్ట్రానికి విశాఖె భవిష్యత్తు అని అమర్నాథ్ నొక్కి వక్కాణించారు.

## హోటల్ అశోక్‌లో ప్రపంచ బౌద్ధ ధర్మ శిఖర సమ్మేళనం

**విజయవాడ, (పీఐబీ):** ప్రపంచ బౌద్ధ ధర్మ శిఖర సమ్మేళనం ఈ రోజు న న్యూ ఢిల్లీ లో హోటల్ అశోక్ లో జరగగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ శిఖర సమ్మేళనం యొక్క ప్రారంభిక సదస్సు లో పాలుపంచుకొని, సభికుల ను ఉద్దేశించి ప్రసంగిచారు. ప్రధాన మంత్రి ఒక ఛాయాచిత్ర ప్రదర్శన లో కలియతిరిగారు బుద్ధుని ప్రతిమ కు ఆయన పుష్పాంజలి ని సమర్పించారు. పంతొమ్మిది మంది ప్రముఖ బౌద్ధ భిక్షువుల కు ప్రత్యేక దుస్తుల (చివర్ దాన) ను కూడా ఆయన అందజేశారు.

సమావేశాని కి తరలి వచ్చిన జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, గ్లోబల్ బుద్ధిస్ట్ సమిట్ యొక్క ప్రారంభిక సదస్సు లో పాలుపంచుకోవడాని కి ప్రపంచం నలు మూలల నుండి తరలి వచ్చిన వారందరి కి స్వాగతం పలికారు. 'అతిథి దేవో భవ' (ఈ మాటల కు- అతిథులు దైవం తో సమానం- అని భావం ) అనేది బుద్ధుడు పుట్టిన ఈ గడ్డ యొక్క సంప్రదాయం, మరి బుద్ధుని ఆదర్శాల ను అనునిత్యం అనుసరిస్తున్న అటువంటి ఎంతో మంది ప్రముఖుల హాజరు ను పట్టి చూస్తే, మనలకు చుట్టుప్రక్కల బుద్ధుడే స్వయం గా ఇక్కడ కు విచ్చేశారా అనే అనుభూతి కలుగుతున్నది అని అని ఆయన అన్నారు. "బుద్ధుడు వ్యక్తి కి మించి ఒక బోధగా ఉన్నారు." అని ప్రధాన మంత్రి అన్నారు. బుద్ధుడు స్వరూపానికి మించి ఒక ఆలోచన గా ఉన్నారు, బుద్ధుడు చిత్రణ కు మించి ఒక చేతన గా ఉన్నారు. ఇంకా, బుద్ధుని యొక్క ఈ చేతన చిరంతరమూ, నిరంతరమూను." అని ప్రధాన మంత్రి అన్నారు. విభిన్న ప్రాంతాల నుండి విచ్చేసిన



అటువంటి ఎంతో మంది ఉనికి బుద్ధుని యొక్క విస్తృతి కి ప్రాతినిధ్యం వహిస్తున్నది. అంతేకాకుండా అది మానవాళి ని ఒకే సూత్రం లో పెనవేస్తున్నది కూడాను అని ప్రధాన మంత్రి అన్నారు. సామూహిక ఇచ్ఛాశక్తి యొక్క బలాన్ని గురించి మరియు ప్రపంచ సంక్షేమం కోసం పాటుపడాలి అనేటటువంటి భగవాన్ బుద్ధుని వివిధ దేశాల లో కోట్ల సంఖ్య లో గల అనుయాయుల సంకల్పం గురించి ఆయన ప్రత్యేకం గా ప్రస్తావించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కార్యక్రమం యొక్క ప్రాముఖ్యాన్ని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, గ్లోబల్ బుద్ధిస్ట్ సమిట్ ప్రారంభిక ఘట్టం అన్ని దేశాల ప్రయాసల కు ఒక ప్రభావశీలమైన అటువంటి వేదిక ను ఏర్పరుస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సంస్కృతి మంత్రిత్వ శాఖ కు మరియు ఇంటర్ నేశనల్ బుద్ధిస్ట్ కన్ ఫెడరేశన్ ప్రధాన మంత్రి ధన్యవాదాలు పలికారు.

బౌద్ధం తో తనకు స్వీయ బంధాన్ని ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. తాను పుట్టిన వడ్ నగర్ ఒక ప్రముఖ బౌద్ధ క్షేత్రం అని, వడ్ నగర్ ను శ్రీ హువేన్ సాంగ్ సందర్శించారని ఆయన గుర్తు కు తీసుకు వచ్చారు. సార్ నాథ్ నెలకొన్న కాశీ ని గురించి కూడా శ్రీ నరేంద్ర మోదీ ప్రస్తావించి, బౌద్ధ వారసత్వం తో బంధం యొక్క గాఢత ను గురించి పేర్కొన్నారు.

భారతదేశం స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న అనంతరం 75వ సంవత్సరం లో ఆజాదీ కా అమృత్ కాల్ ను జరుపుకొంటున్న సందర్భం లో గ్లోబల్ బుద్ధిస్ట్ సమిట్ జరుగుతున్నది అని ప్రధాన మంత్రి చెబుతూ, భారతదేశానికి దాని భవిష్యత్తు తో పాటుగా ప్రపంచ హితానికి సంబంధించిన క్రొత్త సంకల్పాలు ఉన్నాయి అని స్పష్టం చేశారు. వేరు వేరు రంగాల లో భారతదేశం ఇటీవల నెలకొల్పిన ప్రపంచ స్థాయి మైలురాళ్ళ కు సాక్షాత్తు భగవాన్ బుద్ధుడుయే ప్రేరణ గా ఉన్నారు అని ఆయన నొక్కిచెప్పారు.

సిద్ధాంతము, అభ్యాసము మరియు సాధన అనే బౌద్ధ పథాన్ని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకువస్తూ, గడచిన తొమ్మిది సంవత్సరాల లోనూ భారతదేశం తాను సాగించిన ప్రయాణం లో ఈ మూడు అంశాల ను పాటిస్తూ వచ్చింది అన్నారు. భగవాన్ బుద్ధుని బోధల ను ప్రచారం చేయడం కోసం భారతదేశం సమర్పణ భావం తో పని చేస్తోంది అని శ్రీ నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం లోను, నేపాల్ లోను బుద్ధిస్ట్ సర్క్యూట్ లను అభివృద్ధి పరచడం గురించి, సార్ నాథ్, కుశీ నగర్ ల పునరుద్ధరణ ను గురించి, కుశీ నగర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గురించి, ఐబిసి సహకారం తో లుమ్బిని లో ఇండియా ఇంటర్ నేశనల్ సెంటర్ ఆఫ్ బుద్ధిస్ట్ హెరిటేజ్ ఎండ్ కల్చర్ ను గురించి ఆయన ప్రస్తావించారు.

మానవాళి కి సంబంధించిన (మిగతా 2లో)

## ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయండి : సీఎం



ముఖ్యమంత్రి జగన్ కీలక ఆదేశాలు ఇచ్చారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమంపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష చేసారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహిళా శిశుసంక్షేమశాఖలో ఉన్న ఖాళీలను కూడా భర్తీచేయాలని సూచించారు. అంగన్‌వాడీలలో నాడు - నేడు పనులపై సీఎం ఆరా తీసారు. ప్రతి అంగన్‌వాడీలో చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు తయారుచేసి.. తనకు నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు.

ముఖ్యమంత్రి జగన్ సంపూర్ణపోషణ కింద పంపిణీ ప్రక్రియకు సంబంధించి సమర్థవంతమైన ఎస్‌ఓపీ రూపొందించాలని సూచించారు. అంగన్ వాడీలపై సమీక్షలో భాగంగా ఫౌండేషన్ స్కూళ్లలో భాగంగా మారిన సుమారు 10వేలకుపైగా అంగన్‌వాడీల్లో పనులు జరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. మిగిలిన సుమారు 45వేల అంగన్‌వాడీలలో కూడా ప్రాధాన్యతా క్రమంలో పనులు చేసుకుంటూ ముందుకెళ్లాలని సీఎం సూచించారు. అంగన్‌వాడీ సెంటర్లలో ఏయే సదుపాయాలు ఉన్నాయి? కల్పించాల్సినవి ఏంటి? అన్న దానిపై (మిగతా 2లో)

## భక్తులకు తాగునీరు సమృద్ధిగా అందించండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింహాచలం వరాహ లక్ష్మి నృసింహ స్వామి చందనోత్సవంనకు వచ్చే భక్తులకు తాగునీరు, ఓఆర్ఎస్ ను సమృద్ధిగా అందించాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన 8వ జోన్ పరిధిలోని 98వ వార్డు, సింహాచలం, గోసాల, బిఆర్టిఎస్ రోడ్డు తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ పి. వరహ నరసింహ రావుతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అప్పన్నస్వామి చందనోత్సవానికి వేలాదిగా భక్తులు వస్తారని, ఎండలు అధికంగా ఉన్నందున జనసంచారం ఉన్న ప్రతీ చోట తాగునీరు ఉండేలా చూడాలన్నారు. అలాగే భక్తుల కొరకు ఏర్పాటు చేసిన ప్రతీ పార్కింగ్ ప్రదేశాలలో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ దీపాలు ఉండాలని, ఎక్కడా భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని,



ఎక్కడికక్కడ ప్రాంతాలను తెలిపే సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, భక్తులకు దాతలు పంచే ప్రసాదాల వద్ద ప్లాస్టిక్ వినియోగం లేకుండా అవగాహన కల్పించి, వ్యర్థాల కొరకు ప్రతీ చోట డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

వార్డులో భవన నిర్మాణ వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు, ప్రజా ఆరోగ్యపు కార్యదర్శులను వారు చేస్తున్న విధులను అడిగి తెలుసుకొని, కొన్ని సూచనలు చేసారు. బిఆర్టిఎస్ రోడ్డు స్వీపింగ్ సరిగా చేయ లేదని, మధ్యాహ్నం పారిశుధ్య కార్మికులచే (మిగతా 2లో)

## 25న విశాఖ శారదాపీఠంలో శంకర జయంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగద్గురు ఆదిశంకరాచార్య జయంత్యుత్సవాలను ఈనెల 25వ తేదీన విశాఖ శ్రీ శారదాపీఠంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శంకర జయంతిని ధార్మిక కార్యక్రమాలతో వేడుకగా నిర్వహించాలని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి నిర్ణయించారు. ఆ మేరకు పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి స్వధర్మ వాహిని సంస్థ సంయుక్త నిర్వహణలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. 25వ తేదీ ఉదయమంతా శంకరాచార్య రచించిన ఉపనిషత్తులను పారాయణ చేస్తారు. మధ్యాహ్నం 3గంటల నుంచి వేద పరిమళం పేరిట వేద సభను నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి గాంచిన వేద పండితులు ఇందులో పాల్గొంటారు. అదే సమయంలో విష్ణు సహస్రనామ పారాయణ, లలితా సహస్రనామ పారాయణ ఉంటుంది. సాయంత్రం 5గంటలకు శంకర స్వరఝురి పేరిట శంకరాచార్య కృతులతో సంగీత కచేరీ ఉంటుంది. అనంతరం శంకరాచార్యుల వారి వైభవాన్ని చాటిచెప్పేలా శంకర సౌరభం పేరుతో ధార్మిక సభను నిర్వహిస్తారు. ఇందులో శంకర స్ఫూర్తిని చాటేలా ఆధ్యాత్మిక వేత్తల ప్రవచనాలు ఉంటాయి. అలాగే (మిగతా 2లో)

## అభివృద్ధిపై వడగాలుల పిడుగు..!



వేసవికాలంలో వడగాలులు తీవ్రత ఎక్కువగా ఉంటోంది.వడగాలుల ప్రభావం ప్రజారోగ్యం, వ్యవసాయం, ఇతర సామాజిక ఆర్థిక సాంస్కృతుల వ్యవస్థలపై పడుతోంది. ఈ విషయాన్ని తన పరిశోధన ద్వారా వెల్లడించారు రమిత్ దేవ్‌నాథ్. ఈయన యూనివర్శిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌లో స్కాలర్‌గా ఉన్నారు.వాతావరణంలో మార్పుల ద్వారా ఉత్పన్నమవుతున్న వడగాలులు భారతదేశం ముందున్న స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు లేదా అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని రమిత్ దేబ్‌నాథ్ బృందం స్పష్టం చేసింది.


ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు భారత్ అన్ని విధాల ప్రయత్నిస్తోంది.ఇందులో పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, సంక్షేమం,ఉపాధి మరియు ఆర్థికాభివృద్ధి అంశాలున్నాయి. అయితే ప్రస్తుతం దేశంలో ఉన్న వడగాలులు ఈ అంశాలపై తీవ్ర ప్రభావం చూపుతూ లక్ష్యాలను చేరుకోకుండా అడ్డుకుంటున్నాయని రమిత్ బృందం వివరించింది.


భారత్‌లో ప్రమాద ఘంటికలు మోగిస్తున్న వాతావరణ మార్పులు,ఆ మార్పులు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల పురోగతిని ఎలా అడ్డుకుంటున్నాయో తెలుసుకునేందుకు పరిశోధకుల భారత దేశపు ఉష్ణోగ్రతల సూచికపై స్టడీ చేశారు. అవి ఏ మేరకు ప్రజల జీవనోపాధిపై ప్రభావం చూపుతున్నాయి, సామాజిక ఆర్థిక పరిస్థితి ఇతరత్ర అంశాలపై ప్రభావం చూపుతున్నాయో విశ్లేషించారు. ఆ తర్వాత 2001-2021 వరకు అంటే 20 ఏళ్లలో ఈ అంశాలు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను ఎలా ప్రభావితం చేశాయో పోల్చి చూశారు.

సిక్సులే కాదు సేవ కూడా..గేమ్ చేంజర్ ఈ పరిశోధనల్లో భారత్‌లో వీచే వడగాలులు స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలకు ఆటంకంగా మారినట్లు రమిత్ దేబ్‌నాథ్ బృందం పేర్కొంది. ఉదాహరణకు భారత్‌లోని ఉష్ణ సూచికలను గమనిస్తే 90శాతంకు పైగా వడగాలుల ప్రభావం దేశంపై ఉందని తేల్చారు. ముందుగా గత 20 ఏళ్లలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల పురోగతిని వాతవరణంలో చోటు చేసుకున్న మార్పుల ద్వారా సంభవించిన మరణాలను పోల్చి చూశారు. భారతదేశ యొక్క స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో వడగాలులు అడ్డంకిగా మారాయని పరిశోధన ద్వారా బృందం తేల్చింది.

ఇక ఈ పరిశోధనల ద్వారా సేకరించిన డేటా పలు అంశాలను వెల్లడిస్తోంది. భారత్‌లోని పలు రాష్ట్రాల్లో స్థిరమైన అభివృద్ధి కనిపించడం లేదంటే ఇందుకు కారణం వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులే అని తేల్చేశారు. ముఖ్యంగా వడగాలులు ఈ పురోగతిని అడ్డుకుంటున్నాయని కనుగొన్నారు.ఈ వడగాలులు భవిష్యత్తులో మరింత ఉగ్రరూపం దాలుస్తాయని హెచ్చరించారు. తెలుగు (మిగతా 2లో)

## బీజేపీ ఎంపీ జీవీఎల్ చే విశాఖ గంగా పుష్కర నిర్వహణ కమిటీ ఏర్పాటు







**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వారణాశిలోని ప్రతిష్ఠాత్మక గంగా పుష్కరాల నిర్వహణ కమిటీ అయిన కాశీ తెలుగు సమితి గౌరవ అధ్యక్షులు ఎంపీ జీవీ నరసింహారావు గారు గంగా పుష్కర నిర్వహణ కమిటీ కోఆర్డినేటర్లుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి కొంత మందిని నియమించడం జరిగింది. వారిలో విశాఖ జిల్లా నుండి కరణంరెడ్డి నరసింగరావు, గూటూరు శంకర్రావు, పాతర్ల పల్లినాగేశ్వర రావు,వంశీ యాదవ్ మరియు కలిగొట్ల సుబ్రమణ్యం గార్లను సహ కోఆర్డినేటర్లుగాను నియమించడం జరిగింది..వీరు వారణాశి లోని తెలుగు వారికి అవసరమైన సదుపాయాలు కలుగ చేయడంతో పాటు, ప్రత్యేక రైళ్ల ద్వారా వారణాశి చేరుకునే తెలుగు యాత్రికుల సౌకర్యార్థం శ్రీ కాశీ తెలుగు సమితి వారితో సమన్వయంతో పని చేస్తారని చెప్పారు. నరసింగరావు మాట్లాడుతూ దేశ ప్రదాని మోదీ పార్లమెంట్ నియోజకవర్గ ఎ వారనాసిలో గంగా పుష్కరాల సందర్భంగ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి సన్నిధిలో సేవ చేసే బాగ్యం కలిపించిన ఎంపి జీవీఎల్ నరసింహారావు కి ధన్యవాదాలు తెలిపారు.

అదేవిధంగా ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో యేల్ల కలను నెరవేరుస్తూ విశాఖ నుండి నేరుగా రైలు రావడానికి కృషి చేసిన ఎంపి రాజ్యసభ జీవీఎల్ కి ధన్యవాదాలు తెలిపారు.

## 10 వార్డు లో వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** బిఎన్ఆర్ నగర్ కొండ మీద వున్న వాటర్ ట్యాంక్ పగిలి పోయి చాలా రోజులు నుండి వాటర్ వృథ గా పోతున్నది. అక్కడ స్థానిక ప్రజలు సమస్య ను తెలియజేయడంతో 10 వ వార్డ్ ఇంఛార్జి జగ్గుపపిల్ల అప్పలరాజు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని వెంకట్రావు దృష్టికి తీసుకు వెళ్లడంతో అక్కడ కొత్త టాంక్ పెట్టారు. అక్కడ అందరికీ మంచినీరు అందడంతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. 33 సచివాలయం కన్వీనర్ మొల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు తోట గరువు, తెలుగుదేశం పార్టీ ఆఫీసులో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సన్యాసిరావు మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ యొక్క దశ దిశ మారాలంటే 2024 లో మరలా చంద్రబాబు ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చూడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, అధ్యక్షులు గాడి సత్యం, ప్రధాన కార్యదర్శి పోతిన భరత్, జిల్లా నాయకులు ఒమ్మి పోలరావు,ఏడువాక సన్యాసిరావు, ఉపాధ్యక్షులు కొత్తల గోపాల్,దువ్వి తాతారావు,నమ్మి గణేష్,పరదేశీ ఆనంద్,బసవదేవుళ్ళు ,సంజయ్, ఒమ్మి మోహన్,రవి, బాల,ఆర్. గణపతి,జి. రామకృష్ణ, రాము, వి.గణేష్, ఎస్. గోపి, జి. రమణ,వెంకట్ నాయుడు,కాయిత గోవింద్, ఒమ్మి పైడిరాజు, కె. శ్రీను, వరలక్ష్మి,కృష్ణవేణి, అప్పలరాజు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా చంద్రబాబు జన్మదినోత్సవ వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 73వ జన్మదిన వేడుకలు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో గురువారం ఉదయం పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణ రావు అధ్వర్యంలో అత్యంత ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, హాస్పటల్ సిబ్బంది నర్సులకు, శానిటరీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, నాగ జగదీష్ చేతుల మీదగా రొట్టె, పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం శ్రీ నూకాంబిక అమ్మవారు దేవాలయంలో చంద్రబాబు నాయుడు పేరుతో ప్రత్యేక పూజలు అర్చక స్వాములు నిర్వహించారు. చంద్రబాబుకి శుభం కలగాలని 2024లో ముఖ్యమంత్రిగా అమ్మవారు ఆశీర్వదించాలని, ఆరోగ్యంగా ఉండే విధంగా దీవించి రాష్ట్ర ప్రజలకు జగన్ రెడ్డి నరహంతకపాలన పోయి ప్రజా సంక్షేమాన్ని ప్రజల భవిష్యత్తు నా బాధ్యతగా గుర్తించిన చంద్రబాబు నాయుడుకు అమ్మవారు చల్లన తల్లి దీవించాలని నాగ జగదీష్ అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. 11 గంటలకు పార్లమెంట్ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి 73 సంవత్సరాలు వేడుకలను నినాదాలతో చప్పట్లు చరుస్తూ చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు మాదంశెట్టి నీలాబాబు బొడ్డేడ జోగినాయుడు ధనాల విష్ణుచౌదరి అక్కిరెడ్డి రమణబాబు సందిని చినబాబు పల్లెల నాగేశ్వరరావు సూరే సతీష్ రొంగలి సూరిబాబు రేఖ రమణమూర్తి మల్ల గణేష్ కుప్పిలి జగన్ కోట్ని రామకృష్ణ బోడి వెంకటరావు అండి బోయిన శేషు విల్లూరి రమణబాబు కర్రీ మల్లేశ్వరరావు పొలిమేర నాయుడు దూలం ప్రసాద్ కోట్ని రాంబాబు కాండ్రేగుల ముకుంద మల్ల శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలకు అభిమానులకు నాగ జగదీష్ పుచ్చకాయలు అందజేశారు

## సంక్షేమ వసతి గృహాల్లో ని పిల్లలకు ఎనీమియా పరీక్షలు జరిపించి పౌష్టికాహారం ఇవ్వాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఎనీమియా, బరువు తక్కువ ఉన్న పిల్లలు..ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తిసుకునే విధంగా తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని, రానున్న వారం రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలకు ఎనీమియా పరీక్షలు చేయించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులు ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పురోగతిపై జిల్లా కలెక్టరు కృతికా శుక్లా.. వైద్య ఆరోగ్యం, విద్యా, ప్రణాళిక, శిశు సంక్షేమం మహిళా అభివృద్ధి, డీఆర్డీఏ, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, గిరిజన సంక్షేమ, ఇంటర్మీడియట్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. చిన్నారులు, కిషోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలలో రక్తహీనత లోపాన్ని అధిగమించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా చక్కటి పౌష్టికాహారం అందిస్తుందన్నారు. ప్రధానంగా చిన్నారుల్లో ఎనీమియా, బరువు తక్కువ ఉన్న పిల్లలకు..ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా తినే విధంగా తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. రానున్న వారం రోజుల్లో రెండవ దశ కింద ప్రభుత్వ పాఠశాలలతో పాటు అన్ని సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న చిన్నారులకు ఎనీమియా పరీక్షలు నిర్వహించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు సక్రమంగా అన్ని పీహెచ్సీల్లో సక్రమంగా పరీక్షలు చేయించాలన్నారు. ప్రాముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల వారిగా 0-5 వయసు కలిగిన చిన్నారులకు ఆధార్ నమోదు చేయించాలని, ఇందుకు ప్రత్యేక ఆధార్ నమోదు క్యాంపులు నిర్వహించాలని కలెక్టరు అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రమేష్, సీపీవో పి.త్రినాథ్, సోషల్ వెల్ఫేర్ జేడీ జే.రంగలక్ష్మి దేవి, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, డీఐవో డా ఐ. ప్రభాకర్, డీవైఈవో ఆర్జే డానియల్ రాజ్, నైపుణ్య శిక్షణాధికారి ఇతర అధికారులు తదితరులు హాజరయ్యారు.

**శుక్రవారం 21-04-2023**
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
వైశాఖ మాసం

| | |
|---|---|
| తిథి | : బ. పాడ్యమి ఉ. 08.36 |
| నక్షత్రం | : భరణి రా. 11.26 |
| వర్జ్యం | : ఉ. 09.00 ల 10.36 |



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పదో వార్డులో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు పదో వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి భర్త మద్దిల రాజ శేఖర్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. వార్డ్ అధ్యక్షులు అప్పలనాయుడు, రాజశేఖర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టా రు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## 9 వ వార్డు లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల, 9 వ వార్డు కార్పొరేటర్ స్వాతి దాస్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ జగనన్నే మా భవిషత్ కార్యక్రమంలో భాగంగా 9 వ వార్డు సంజయ్ గాంధీ కోలనీ 34 వ సచివాలయం భగవాన్ దాస్ కాలనీ పరిధిలో వైసీపీ సీనియర్ నాయకులు, కన్వీనర్ మారిశెట్టి నాగేశ్వరరావు వాలంట్రీలు, గృహ సారదులతో కలసి సీర . అనంత్ , కుమార్ మాస్టర్, త్రినాద్ , ఎన్ .లక్మి , బంగారు నాయుడు ప్రతి ఇంటింటికి వెళ్లి గత ప్రభుత్వంకి జగనన్న ప్రభుత్వంకి తేడా వివరిస్తూ ఈ కార్యక్రమంలో ఇచ్చిన ప్రశ్నలకు వారి నుండి అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకొని వ్రాసి కార్పొరేటర్ అందజేశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## హెూటల్ అశోక్‌లో ప్రపంచ బౌద్ధ ధర్మ శిఖర సమ్మేళనం

అంశాల పట్ల భారతదేశం సహానుభూతి ఇమిడిపోయి ఉంది అంటే అందుకు ఖ్యాతి భగవాన్ బుద్ధుని బోధల కు దక్కుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. పీస్ మిశన్స్ మరియు తుర్కియే లో భూకంపం సంభవించినప్పుడు రక్షణ కార్యకలాపాల లో భారతదేశం హృదయపూర్వకం గా పాలుపంచుకోవడాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. "140 కోట్ల మంది భారతదేశం వాసుల లోని ఈ భావోద్వేగాన్ని ప్రపంచ దేశాలు గమనించి, గ్రహించి, స్వీకరించాయి." అని ఆయన అన్నారు. బుద్ధ ధమ్మ మరియు శాంతి లను వ్యాప్తి చేయడం కోసం భావ సారూప్యం, సమాన హృదయ స్పందన కలిగిన అటువంటి దేశాల కు అవకాశాన్ని ఐబిసి వంటి వేదిక లు అందిస్తున్నాయి అని కూడా ఆయన అన్నారు.

"సమస్య నుండి మొదలైన ప్రయాణం పరిష్కారం వద్ద కు చేరుకోవడం అనేదే బుద్ధుని సిసలైన ప్రస్థానం గా ఉన్నది." అని ప్రధాన మంత్రి అన్నారు. భగవాన్ బుద్ధుని పయనాన్ని గురించి ప్రధాన మంత్రి మరింత గా వివరిస్తూ, ఆయన తన రాజ మహలు మరియు రాచరికం యొక్క జీవన విధానాన్ని వదలి పెట్టారు. ఎందుకు అంటే ఆయన ఇతరుల జీవనం లో ఉన్నటువంటి వేదన ను గుర్తించారు అని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. ఒక వ్యక్తి ఎప్పుడైతే స్వార్థం తో కూడిన ఆలోచన లను విడచిపెట్టి, సంకుచిత మనస్తత్వాన్ని వదలిపెట్టి, ప్రపంచం గురించిన బుద్ధ మంత్రం యొక్క సారాన్ని ఆకళింపు చేసుకొన్నప్పుడు అది మాత్రమే సమృద్ధి యుక్త ప్రపంచ ఆవిష్కారం అనే లక్ష్యాన్ని చేరుకోవడానికి ఉన్నటువంటి ఒకే ఒక దారి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. వనరుల కొరత ను ఎదుర్కొంటున్న దేశాల ను గురించి మనం పట్టించుకొంటేనే ఒక మెరుగైనటువంటి మరియు స్థిరమైనటువంటి ప్రపంచాన్ని ఆవిష్కరించడానికి వీలవుతుంది అని ఆయన నొక్కిచెప్పారు. "ప్రతి ఒక్క వ్యక్తి మరియు ప్రతి ఒక్క దేశం యొక్క ప్రాధాన్యం దేశ హితం తో పాటు ప్రపంచ హితం కూడా కావాలి అనేదే ప్రస్తుతం ఉన్నటువంటి తక్షణావసరం", అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు.

వర్తమాన కాలం ఈ దశాబ్దం లోకెల్లా అత్యంత సవాలు తో కూడినటువంటి కాలం అని ప్రధాన మంత్రి అన్నారు. ఒక ప్రక్క యుద్ధం జరుగుతోంది, ఆర్థికపరమైన అస్థిరత్వం ఉంది, ఉగ్రవాదం మరియు ధార్మిక తీవ్రవాదం.. మరో ప్రక్క ప్రజాతులు అంతరించడంతోను, మంచుదిబ్బ లు కరిగిపోతూ ఉండడం తోను ఎదురవుతున్న జలవాయు పరివర్తన సవాలు అని ఆయన అన్నారు. ఈ విపరిణామాలన్నింటి మధ్య బౌద్ధాన్ని నమ్మేటటువంటి మరియు జీవులన్నిటి సంక్షేమాన్ని కోరుకొనేటటువంటి ప్రజానీకం కూడా ఉన్నారు అని ప్రధాన మంత్రి అన్నారు. ఈ ఆశే, ఈ విశ్వాసమే ఈ పృథ్వి యొక్క అతి పెద్ద బలం గా ఉంది. "ఈ ఆశ ఎప్పుడైతే సార్వజనికం అయిపోతుందో బుద్ధుడు ప్రవచించిన ధమ్మ అనేది ప్రపంచం యొక్క నమ్మిక గా అవుతుంది. మరి బుద్ధుడు ఏదైతే అనుభూతి ని చెందారో అది మానవ జాతి తాలూకు విశ్వాసం గా పరిణమిస్తుంది." అని ప్రధాన మంత్రి అన్నారు.

ఆధునిక కాలం లోని సమస్య లు అన్నీ వాటంతట అవే భగవానుడు ప్రాచీన కాలం లో బోధించిన బోధ ల ద్వారా పరిష్కారాల దిశ గా సాగుతాయి అని శ్రీ నరేంద్ర మోదీ చెప్తూ, తద్వారా బుద్ధుని బోధల కు గల ఔచిత్యాన్ని నొక్కి చెప్పారు. భగవాన్ బుద్ధుడు యుద్ధాన్ని, ఓటమి ని విడనాడుతూ, చిరకాల శాంతి కోసం పాటు పడుతూ విజయాన్ని చేజిక్కించుకోండని చెప్పారని ప్రధాన మంత్రి అన్నారు. శత్రుత్వాన్ని శత్రుత్వం తోనే ఎన్నటికీ ఎదురొడ్డ జాలం, సంతోషం అనేది ఏకత్వం లోనే దాగి ఉంది అని ఆయన అన్నారని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ఒక వ్యక్తి అన్యుల కు ఏదైనా ఒక విషయాన్ని చెప్పే కంటే ముందు గా తన ఆచరణ ఎలా ఉన్నదీ పరిశీలన చేసుకోవాలి. ఇది తన సొంత అభిప్రాయాల ను ఇతరుల పైన రుద్దాలని నేటి ప్రపంచం లో సర్వత్ర వ్యాపించి ఉన్నటువంటి జాడ్యాన్ని అంతం చేయగలుగుతుంది అని కూడా ఆయన అన్నారు. బుద్ధుని బోధల లో తనకు నచ్చిన 'అప్ప దీపో భవ:' ను గురించి ప్రధాన మంత్రి మరోమారు తెలియ జేశారు. ఈ మాటల కు 'మీకు మీరే దారి దీపం కావాలి' అని అర్థం. ఇది భగవానుని బోధ ల తాలూకు శాశ్వత ప్రాసంగికత ను చాటి చెబుతోంది. 'ప్రపంచాని కి బుద్ధుడి ని మా దేశం ఇచ్చింది తప్ప యుద్ధాన్ని ఇవ్వ లేదు' అంటూ కొన్ని సంవత్సరాల క్రిందట ఐక్య రాజ్య సమితి లో తాను చెప్పినట్లు ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వచ్చారు.

"బుద్ధుని మార్గం భవిత కు మార్గం, అంతేకాదు అది ఎల్లకాలం మనుగడ లో ఉండేటటువంటి మార్గం కూడాను' అని ప్రధాన మంత్రి అన్నారు. "ప్రపంచం గనుక బుద్ధుని బోధల ను అవలంబించి ఉన్నట్లయితే జలవాయు పరివర్తన సమస్య ను ప్రపంచం ఎదుర్కొనేదే కాదు" అని ప్రధాన మంత్రి అన్నారు. దేశాలు అన్య దేశాల ను గురించి గాని, భావి తరాల ను గురించి గాని ఆలోచించడం ఆపివేసినందువల్లనే ఈ సమస్య తలెత్తింది అని ప్రధాన మంత్రి వివరించారు. ఈ పొరబాటు పెద్ద ఆపద స్థాయిల కు పెరిగిపోయింది అని ఆయన అన్నారు. స్వీయ ప్రయోజనాన్ని గురించిన ఆలోచన కు తావు ఇవ్వకుండా సత్ ప్రవర్తన ను కలిగివుండాలి అని బుద్ధుడు చెప్పారు, ఎందుకంటే అటువంటి ప్రవర్తన మొత్తం మీద శ్రేయస్సు కు దారి తీస్తుంది అని ప్రధాన మంత్రి అన్నారు.

ప్రతి ఒక్క వ్యక్తి ఏదో ఒక పద్ధతి లో ఈ భూమి ని ఏ విధం గా ప్రభావితం చేస్తున్నదీ ప్రధాన మంత్రి తన ప్రసంగం లో ప్రముఖం గా ప్రకటించారు. అది జీవన శైలి కావచ్చు, తీసుకొనే ఆహారం కావచ్చు, లేదా ప్రయాణపు అలవాట్లు కావచ్చు అని ఆయన పల్లిస్తూ, జలవాయు పరివర్తన తో పోరాడే దిశ లో అందరూ వారి వంతు గా తలో చేయి ని వేయవచ్చును అని ఆయన అన్నారు. లైఫ్ స్టయిల్ ఫార్ ఎన్ వైరన్ మంట్ లేదా మిశన్ లైఫ్ (%వీఱంంఱశీఅ ూఱఖీజు%) ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించి, ప్రజలు చైతన్యవంతులు అయి వారి జీవన శైలి ని మార్చుకోవడం అంటూ జరిగితే అటువంటప్పుడు జలవాయు పరివర్తన అనే భారీ సమస్య ను కూడా పరిష్కరించడం కుదురుతుంది అని ప్రధాన మంత్రి అన్నారు. "మిశన్ లైఫ్ బుద్ధుని ప్రేరణ ల నుండి ప్రభావితం అయింది. మరి అది బుద్ధుని భావజాలాన్ని మునుముందుకు తీసుకుపోతుంది", అని శ్రీ నరేంద్ర మోదీ అభివర్ణించారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగం చివర లో భౌతికవాదం మరియు స్వార్థపరత్వం ల వ్యామోహాల నుండి బయటపడి 'భవతు సబ్ మంగళాని' అనే భావన ను అలవరచుకోవాలి అని నొక్కిచెప్పారు. బుద్ధుడి ని ఒక ప్రతీక గా గాక ఒక ప్రతిబింబం గా కూడాను తీసుకోవాలి అని ఆయన అన్నారు. వెన్ను ను చూపి పరారవడం కాకుండా ఎప్పటికీ మునుముందుకే సాగిపోతూ ఉండాలి అన్న బుద్ధుని మాటల ను మనం జ్ఞాపకం పెట్టుకొన్నప్పుడే ఈ సంకల్పాన్ని నెరవేర్చవచ్చును అని ఆయన వ్యాఖ్యానించారు. అందరు ఒక్కటి గా కలసి ముందంజ వేస్తే సంకల్పాలు సాకారం అవుతాయి అనే విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమం లో సంస్కృతి శాఖ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, చట్టం మరియు న్యాయం శాఖ కేంద్ర మంత్రి శ్రీ కిరణ్ రిజీజూ, సంస్కృతి శాఖ సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్ వాల్, మీనాక్షి లేఖి మరియు ఇంటర్ నేశనల్ బుద్ధిస్ట్ కన్ ఫెడరేశన్ సెక్రట్రి జనరల్ డాక్టర్ శ్రీ ధమ్మపియ లు పాల్గొన్నారు.

## ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయండి : సీఎం

గ్రామ సచివాలయాల ద్వారా సమాచారం తెప్పించుకోవాలని నిర్దేశించారు. ఫ్యాన్లు, లైట్లు, ఫర్నిచర్, టాయిలెట్లు ఇలాంటి సౌకర్యాలపై సమాచారం తెప్పించుకోవాలన్నారు. పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించే పరికరాలను కూడా అంగన్‌వాడీల్లో ఉంచుకోవాలని నిర్దేశించారు.

గ్రోత్ మానిటరింగ్ ఎక్విప్‌మెంట్‌ను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని సీఎం ఆదేశించారు. మహిళా శిశుసంక్షేమశాఖలో ఉన్న ఖాళీలను కూడా భర్తీచేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. సంపూర్ణపోషణ కింద పంపిణీ ప్రక్రియకు సంబంధించి సమర్థవంతమైన ఎస్‌ఓపీ రూపొందించాలన్నారు. పెన్షన్లు ఎంత పకడ్బందీగా పంపిణీ చేస్తున్నామో.. సంపూర్ణ పోషణ పంపిణీ కూడా అంతే సమర్థవంతంగా చేయాలన్నారు. క్రమం తప్పకుండా అంగన్‌వాడీలపై పర్యవేక్షణ జరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేసారు. ఎప్పటికప్పుడు అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలిస్తూ.. అక్కడి పరిస్థితులను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీల్లో సూపర్ వైజర్లపైన కూడా పర్యవేక్షణ పకడ్బందీగా ఉండాలని సీఎం నిర్దేశించారు.

## భక్తులకు తాగునీరు సమృద్ధిగా అందించండి

శుభ్రం చేయించాలని ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. వార్డులో వున్నా ఖాళీ స్థలాలలో చెత్త అధికంగా వుందని, స్థల యజమానులచే ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని, ఖాళీ స్థలాలలో వ్యర్ధాలు వేయకుండా పరిసర ప్రాంతాలలోని నివసితులకు అవగాహన కల్పించాలన్నారు.

అనంతరం తెన్నేటి పార్కు పరిసరాలను పరిశీలించి వ్యర్ధాలు ఎప్పటికప్పుడు తొలగించి ఆయా ప్రాంతం అంతా శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్ కి ఆదేశించారు. తదుపరి అప్పుఘర్ లొని చెత్త బదిలీ పాయింటును పరిశీలించి, ఏ రోజు చెత్త ఆ రోజు వెనువెంటనే కాపులుప్పాడ యార్డుకు తరలించాలని, తరలించేటప్పుడు లారీ పై పూర్తిగా నెట్ కప్పాలని సూచించారు.

ఈ పర్యటనలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, జోనల్ కమిషనర్లు మల్లయ్య నాయుడు, విజయలక్ష్మి, పర్యవేక్షక ఇంజినీరు వేణుగోపాల్ రావు, రామ్మోహన్ రావు, డిడి(హార్టికల్చర్) ఎం. దామోదర రావు, ఏఎంఓహెచ్, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 25న విశాఖ శారదాపీఠంలో శంకర జయంతి

శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరులకు పీఠార్చన నిర్వహిస్తారు. ఉదయం ఆదిశంకరాచార్యుల వారికి విశేష అభిషేకం, మహా మంగళ హారతులతో శంకర జయంతి వేడుకలు ప్రారంభమవుతాయి. శంకర సంప్రదాయాన్ని అనుసరిస్తూ, ఆదిశంకరుల వారి అద్వైత సిద్ధాంతాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్న పీఠాల్లో కీలకమైనది విశాఖ శ్రీ శారదాపీఠమని ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి తెలిపారు. భారతీయ సనాతన ధార్మిక సంస్కృతికి మూలాధారం చతుర్వేదాలేనని, వేద పరిరక్షణ కోసమే వేదసభను నిర్వహిస్తున్నామని వివరించారు. 25వ తేదీన మంగళవారం నాడు విశాఖ శ్రీ శారదాపీఠంలో నిర్వహించే శంకర జయంతి వేడుకల్లో అంతా పాల్గొనాలని స్వాత్మానందేంద్ర స్వామి పిలుపునిచ్చారు.

## అభివృద్ధిపై వడగాలుల పిడుగు..!

రాష్ట్రాలకు కూడా వడగాలుల ప్రమాదం పొంచి ఉంది.

ప్రభుత్వాలు, వాతావరణ నిపుణులు వెంటనే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులను పసిగట్టి వాటికి పరిష్కార మార్గాలు కనుగొనాలని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి సమస్యలు పరిష్కరించడంలో ప్రపంచ దేశాలు అనుసరిస్తున్న చర్యలను భారత్ కూడా అమలు చేస్తే నష్టం కొంతవరకు నివారించొచ్చని సూచిస్తున్నారు.

చివరిగా రమిత్ దేవ్‌నాథ్ మరో హెచ్చరిక జారీ చేశారు. భారత్‌లో వడగాలుల తీవ్రత వేగంగా పెరుగుతోందని ఇప్పటికే దేశంలో నివసిస్తున్న 80శాతం మంది ప్రజలు డేంజర్ జోన్‌లో ఉన్నట్లు చెప్పారు.అయితే వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులతో మరణాలు సంభవిస్తే వాటిని పరిగణలోకి తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఈ పరిస్థితిని వెంటనే చక్కబెట్టకపోతే భారత్ నిర్దేశించుకున్న స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం పెనుసవాలుగా మారుతుందని హెచ్చరించారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 21-04-2023

# నిజమైన అక్షయము

**అక్షయతృతీయ అంటే ఏమిటి ?**

ఈ రోజునే సింహాచల వరాహ నరసింహ స్వామి వారి చందనోత్సవం.

అదే రోజున పరశురామ జయంతి .

**మరిన్ని అక్షయ తృతీయ ప్రాముఖ్యతలు.**

1. పరశురాముని జన్మదినం
2. పవిత్ర గంగా నది భూమిని తాకిన పర్వదినం
3. త్రేతాయుగం మొదలైన దినం
4. శ్రీకృష్ణుడు తన బాల్యమిత్రుడైన కుచేలుని కలుసుకొన్న దినం
5. వ్యాస మహర్షి "మహా భారతము"ను, వినాయకుని సహాయముతో, వ్రాయడం మొదలుపెట్టిన దినం
6. సూర్య భగవానుడు అజ్ఞాతవాసములో వున్న పాండవులకు "అక్షయ పాత్ర" ఇచ్చిన దినం
7. శివుని ప్రార్థించి కుబేరుడు శ్రీమహాలక్ష్మితో సమస్త సంపదలకు సంరక్షకునిగా నియమింపబడిన దినం
8. ఆదిశంకరులు "కనకధారాస్తవం" ను చెప్పిన దినం
9. అన్నపూర్ణా దేవి తన అవతారాన్ని స్వీకరించిన దినం
10. ద్రౌపదిని శ్రీకృష్ణుడు దుశ్శాసనుని బారినుండి కాపాడిన దినం.

అక్షయ తృతీయ రోజున బంగారం తప్పక కొనాలా?

అక్షయ తృతీయ అంటేనే నేటికాలంలో బంగారం, వెండి లేదా ఇతర ఏదేని విలువైన వస్తువులు కొనడం అనేది ప్రచారంలో ఉంది. ఈ రోజున కొన్నది అక్షయం అవుతుందని చెప్పిన వ్యాపార ప్రచారాన్ని వాస్తవంగా నమ్మి వాటిని కొనుగోలు చేయడం ఆనవాయితీగా మారింది.

అసలు అటువంటివి కొనాలని అనుకుని డబ్బు లేకున్నా అప్పు చేసో, తప్పు చేసో కొంటే, కొన్న బంగారం అక్షయం, అవడం అటుంచి, చేసిన అప్పులు, తప్పులు, తత్సంబంధ పాపాలు, అక్షయం అవుతాయని, శాస్త్రాలు వివరిస్తున్నాయి.

అసలు ఈరోజున బంగారం కొనాలి అని శాస్త్రంలో ఎక్కడా చెప్పబడిలేదు.

ఇది కేవలం వ్యాపార జిమ్మిక్ మాత్రమే

అక్షయ తృతీయ నాడు, మనం చేపట్టిన ఏ కార్య ఫలమైనా, (అది పుణ్యం కావచ్చు లేదా పాపం కావచ్చు)

అక్షయంగా, నిరంతరం, జన్మలతో సంబంధం లేకుండా, మన వెంట వస్తూనే ఉంటుంది.

పుణ్య కర్మలన్నీ విహితమైనవే.

అందునా, ఆ రోజు ఓ కొత్త కుండలో గానీ, కూజాలో గానీ, మంచి నీరు పోసి,దాహార్తులకు శ్రద్ధతో సమర్పిస్తే, ఎన్ని జన్మలలోనూ, మన జీవుడికి దాహంతో గొంతు ఎండి పోయే పరిస్థితి రాదు.

అతిధులకు, అభ్యాగతులకు, పెరుగన్నంతో కూడిన భోజనం సమర్పిస్తే, ఏ రోజూ ఆకలితో మనం అలమటించవలసిన రోజు రాదు.

వస్త్రదానం వల్ల తదనుగుణ ఫలితం లభిస్తుంది.

అర్హులకు స్వయంపాకం, దక్షిణ, తాంబూలాదులు సమర్పించుకుంటే, మన ఉత్తర జన్మలలో, వాటికి లోటు రాదు.

గొడుగులు, చెప్పులు, విసన కర్రల లాటివి దానం చేసుకోవచ్చు.

ముఖ్యంగా ఆ రోజు నిషిద్ధ కర్మల జోలికి వెళ్ళక పోవడం ఎంతో శ్రేయస్కరం.

ఓ సారి పరిశీలిస్తే,"భాగవతం" ప్రధమ స్కంధం ప్రకారం, పరీక్షిత్ మహా రాజు కలి పురుషుడికి ఐదు నివాస స్థానాలను కేటాయించాడు.

అవి: జూదం, మద్య పానం, స్త్రీలు, ప్రాణి వధ, బంగారం.

వీటితో పాటు కలి కి లభించినవి

ఇంకో ఐదు: అసత్యం, గర్వం, కామం, హింస, వైరం.

జాగ్రత్తగా పరిశీలిస్తే, ఆ పైన ఉన్న ఐదిటికీ ఇవి అనుషంగికాలు.

ఆ పై ఐదిటినీ ఇవి నీడలా వెన్నంటే ఉంటాయి.

అక్షయ తృతీయ రోజు ఎవరైనా, ఈ ఐదిటిలో దేని జోలికి వెళ్ళినా, కలి పురుషుడి దుష్ప్రభావం అక్షయంగా వెంటాడుతూనే ఉంటుంది.

# ఘనంగా గాజువాకలో చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గౌరవ నీయులైన పల్లా శ్రీనివాసరావు ఆదేశాలమేరకు అధ్యక్షులు రట్టి వాసు అధ్యక్షతన గాజువాక 65వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యవర్గం ఆధ్వర్యంలో ముందుగా బీసీ రోడ్డు వద్దనున్న స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి వార్డ్ ఇంచార్జ్ బైపిలి గాంధీ . వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు. వార్డు కార్యదర్శి కర్రీ కృష్ణ. క్లస్టర్ ఇంచార్జ్ అంగ కృష్ణ.గాజువాక బీసీ సెల్ కార్యదర్శి పోతున్న వెంకటేశ్వరరావు . గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షులు సరగడం సుజాత. విశాఖ పార్లమెంటరీ మహిళా అధికారి ప్రతినిధి సమిడి ఉమా. పూలమాలలు వేసి అనంతరం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఫోటో కి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి పేదవారికి పండ్లు తీపి మిఠాయిలు పంచి జన్మదిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వార్డ్ అధ్యక్షుడు రట్టి వాసు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలోని నడిపించే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు అని అది చంద్రబాబు నాయుడు కే సాధ్యమని ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని 2024లో ఎగిరేది తెలుగుదేశం జెండానని జోష్యం చెప్పారు అలాగే బైపిల్లి గాంధీ మాట్లాడుతూ ఆ దేవుడు ఆశీస్సులు మా కార్యకర్తల ఆయుస్సుతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చంద్రబాబు నాయుడు జీవించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నామని అని తెలిపారు ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా మహిళా నాయకురాలు రట్టి జయమ్మ. వార్డు యువత కార్యదర్శి శుక్ల కామేష్ . వార్డ్ నాయకులు యాదగిరి ప్రసాద్. వార్డ్ నాయకులు శివంగి నాగేశ్వరరావు . కర్రీ చిట్టిబాబు.వార్డ్ ఆర్గనైజర్ సెక్రెటరీ రట్టి సంతోష్ . కెవిఎస్ ప్రసాద్. త్రినాథ్ . తెలుగు యువత విజయ్. బోసర శాంతి. కర్ణం పార్వతి. కొత్తకోట ఉష. మలైట్టి లక్ష్మి. వార్డు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కారణ కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేఖ ఉద్యమంలో ఇంటక్ కీలకపాత్ర పోషిస్తుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా చేపడుతున్న అన్ని ఉద్యమాల్లో ఇంటక్ కార్యక వర్గం భారీగా పాల్గొనటమే కాకుండా ఢిల్లీలో కూడా ఉద్యమం చేపట్టిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో వివిధ పార్టీల ఎంపీలు, ప్రజా సంఘాల మద్దతు కోరామన్నారు. ఉద్యోగుల వేతన సవరణ విషయంలో నిర్లక్ష్యం తగదని, గుర్తింపు యూనియ నక్కు చేతకాదని చెబితే మేము చేసి చూపిస్తామన్నారు. కార్మిక వర్గాన్ని ఇబ్బంది లకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, ఎస్ఏ.నాయుడు, బి. ముర శీరాజు, కొవిరి అవతారం, మొల్లి ఈశ్వరరావు, సుబ్బయ్య, కొమ్ము ప్రసాద్, గొం దేశి ప్రభాకర్రెడ్డి, జెర్రిపోతులు మోహన్, కోరాడ వెంకటరావు, రవి, నర్సింగరావు, మంత్రి గోపినారాయణ ఇతరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంతో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో పరవాడ మండలం వెన్నెలపాలెం వారి స్వగృహమునందు గురువారం కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి రెట్టింపు ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ సైకో జగన్ రెడ్డి పరిపాలనతో ప్రజలు విసుకెక్కిపోయారని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ఎదురు చూస్తూ వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. మరలా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి పైల జగన్నాథరావు, పరవాడ సీనియర్ టిడిపి నాయకులు పైల సన్యాసిరావు మాస్టరు, అట్టా సన్యాసి అప్పారావు, మండల టిడిపి అధ్యక్షుడు వియ్యపు చిన్న, మండల తెలుగు యువత అధ్యక్షుడు పైల చిన్న అక్కునాయుడు,పైల బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావం చూపిన పల్లా



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** గాజువాక ,విశాఖ సమాచారం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడి జన్మదినం సందర్భంగా నిరుపేద పిల్లలను దత్తత తీసుకొని విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఉదార మనసు చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ తెలుగుదేశం పార్టీ మంత్రి, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు , ఆంధ్ర ఎమ్మెల్సీ చిరంజీవి రావు, విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ భరత్ ఆధ్వర్యంలో పెదగంట్యాడ, 75 వ వార్డు ముసలినాయుడు పాలెం గ్రామం లో నివసిస్తున్న ఈ శివ లక్ష్మి (29) భర్త రెండేళ్ల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ తో అకస్మాత్తుగా మరణించడం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు , దుర్గా మిత్రణందన్ (9) , తన్విక సాయి (6) వీరు ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న పల్లా శ్రీనివాసరావు వారికి మనోధైర్యం చెప్పి పిల్లల ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అవసరమయ్యే ఖరచ్చులను మొత్తం బరించి వారిని దత్తత తీసుకున్నారు. వారు కుటుంబం సభ్యులు మాట్లాడుతూ వారి కష్టాలను చెప్పి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అవ్వాలని,వారు నిండు నూరేళ్ళు ఆయు ఆరోగ్యాలతో ఉండాలనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు ,ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ చిరంజీవిరావు , విశాఖ పార్లమెంటరీ ఇంఛార్జి భరత్ , గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రసాదం శ్రీనివాసరావు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దల్లి వాని పాలెం లో చలివేంద్రాన్ని ప్రారంభం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పెదగంట్యడ మండలం దల్లివానిపాలెం గ్రామం ప్రధానకూడలిలో మహాత్మా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ జ ఆధ్వర్యంలో స్వర్గీయ తిప్పల చిన అప్పారావు, తిప్పల అరుణల జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యతిది జీవీఎంసీ 74 వ వార్డ్ కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి పాల్గొని వారి చేతులమీదుగా తన సొంతనిధులతో సుమారు 3 వేల మందికి మజ్జిగ ప్యాకెట్లు అందుజేశారు. ఈ సంధర్భంగా కార్పొరేటర్ వంశీరెడ్డి మాట్లాడుతూ సుమారు నాలుగు దశాబ్దాలుగా గాజువాక వర్తక సంఘం అధ్యక్షులుగా ఉంటూ కళాశీల సంక్షేమం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి తిప్పల చిన అప్పారావు అని, అలాగే ఇంటికి వచ్చిన వారికీ అన్నం పెట్టడం అలాగే ఇరుగుపొరుగు వారికీ ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందించి సహాయ సహకారాలు అందించిన గొప్ప వ్యక్తి అరుణమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి, దల్లి పైడికొండ, రాఘవరెడ్డి హెల్పింగ్ అండ్ ఫౌండర్ సురేష్ రెడ్డి, గొందేసి సునీల్ రెడ్డి, నవీన్ రెడ్డి, బైరెడ్డి గురుమూర్తి, దల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ టిడిపి నాయకుడు రామచంద్రరావును పరామర్శించిన మాజీ మంత్రి బండారు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ టిడిపి నాయకుడు పైల రామచంద్రరావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ నగరంలో ఓమ్ని ఆర్కే హాస్పటల్లో చికిత్స పొందుతున్నాడు. మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి మరియు రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు హాస్పటల్ కి వెళ్లి ఐసీయూలో ఉన్న రామచంద్ర రావునీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మంచి చికిత్స అందించవలసిందిగా డాక్టర్లను కోరారు.

## ఘనంగా శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం గొర్లివానిపాలెం గ్రామ ఆరాధ్య దేవత శ్రీశ్రీశ్రీ మరిడిమాంబ అమ్మవారి పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గొర్లి అమ్మలు(గోపి) అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు . తెల్లవారుజాము 5 గంటల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ అధికార ప్రతినిధి గొర్లి గోపి , ఎంపీటీసీ గొర్లె వరలక్ష్మి ఎరుకు నాయుడు, ఉప సర్పంచ్ గొర్లి రామారావు, వార్డు మెంబర్ పైలా మాధురి అప్పారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆర్ నాయుడు, గొర్లి శ్రీనివాస్, గొర్లి శివాజీ, గొర్లి గిరిబాబు, కెవి ప్రసాద్, అనకాపల్లి మోహన్,పైల రాధాకృష్ణ, రాజాని సన్యాసినాయుడు, సిహెచ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సృష్టికర్త బాబు : గణబాబు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** స్వర్ణాంధ్ర సృష్టికర్త నవ్యాంధ్ర నిర్మాత మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు 73వ జన్మదిన సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు ఆదేశాల మేరకు ఈరోజు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు మరియు జోన్ 1 యువత కోఆర్డినేటర్ సిహెచ్ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక ఈఎస్ఐ హాస్పిటల్ మరియు కోరమండల్ జీవీఎంసీ హాస్పిటల్లో ఫ్రూట్స్ మరియు బ్రెడ్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్ణాటక రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షకురాలుగా కూచి లక్ష్మి



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** కర్ణాటక రాష్ట్రంలో 2023 మే10 వ తారీఖున జరుగు అసెంబ్లీ ఎన్నికలకు రాయచూర్ పార్లమెంట్ లో ఉన్న అన్ని అసెంబ్లీ స్థానాలకు మహిళా కాంగ్రెస్ పర్యవేక్షకురాలుగా కూచి లక్ష్మి నియమితులయ్యారు. ప్రస్తుతం గ్రేటర్ విశాఖ నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా పార్టీకి సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా కూచి లక్ష్మి మాట్లాడుతూ రాయచూర్ పార్లమెంట్ అన్ని అసెంబ్లీ స్థానాలకు పర్యవేక్షకురాలుగా తనను నియమించిన అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నట్టా డిసౌజాకి, రాష్ట్ర కాంగ్రెస్ రథసారధి, గిడుగు రుద్రరాజుకి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రం నుండి అఖిల భారత మహిళా కాంగ్రెస్ తరపున మొదటగా తనపేరును సూచించడం చాలా ఆనందంగా ఉంది అని ఈ నియామకంతో తనపై మరింత భాద్యత పెరిగింది. జరగబోయే ఎన్నికలలో రాయచూర్ పార్లమెంట్ లో అన్ని అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తీవ్రమైన కృషి చేస్తాను అని. పార్టీపట్ల అంకిత భావంతో పని చేసే వాళ్లకు రాష్ట్ర నాయకత్వం, జాతీయ మహిళా కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుంది అన్నారు.

## నేడు సివిల్ సర్వీసెస్ డే

**విజయనగరం:** సివిల్ సర్వీసెస్ డే వేడుకలను శుక్రవారం ఉదయం 10.30 గంటలకు, కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులంతా హాజరు కావాలని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

# రాహుల్ అభ్యర్థనను కొట్టేసిన సూరత్ కోర్టు



మోడీ ఇంటిపేరు ఉన్నవారంతా దొంగలేనంటూ గతంలో 2019 ఎన్నికల సమయంలో చేసిన వ్యాఖ్యల వ్యవహారంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారిస్తూ గతంలో గుజరాత్ లోని సూరత్ కోర్టు తీర్పు ప్రకటించింది.దీంతో రాహుల్ కు రెండేళ్ల జైలు శిక్ష పడటంతో పాటు ఎంపీగా లోక్ సభ సభ్యత్వాన్ని కూడా కోల్పోయారు. ఇప్పుడు ఆ తీర్పుపై స్టే ఇవ్వాలని కోరుతూ రాహుల్ గాంధీ పెట్టుకున్న అభ్యర్థనను సైతం సూరత్ కోర్టు కొట్టేసింది.

మోడీ వ్యాఖ్యలపై గతంలో ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలని కోరుతూ రాహుల్ గాంధీ సూరత్ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఇవాళ మరోసారి విచారణ జరిగింది. వాదోపవాదాల అనంతరం రాహుల్ గాంధీ విజ్ఞప్తిని సూరత్ కోర్టు తోసిపుచ్చింది.

దీంతో ఆయన పార్లమెంట్ సభ్యత్వం పునరుద్ధరణ విషయంలో దారులు మూసుకుపోయినట్లేనని భావిస్తున్నారు. తనను పరువు నష్టం వ్యాఖ్యల కేసులో దోషిగా నిర్ధారిస్తూ ఇచ్చిన తీర్పుపై అప్పీలుకు వెళ్లినందున తీర్పు అమలుపై స్టే ఇవ్వాలని రాహుల్ సూరత్ కోర్టును కోరారు. కానీ కోర్టు మాత్రం అంగీకరించలేదు.

ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పు తన పార్లమెంటు సభ్యత్వంపై తీవ్ర ప్రభావం చూపిందని రాహుల్ గాంధీ ఇవాళ సూరత్ కోర్టు దృష్టికి తెచ్చారు. కానీ కోర్టు మాత్రం రాహుల్ వాదనతో ఏకీభవించలేదు. దీంతో ట్రయల్ కోర్టు తీర్పుపై స్టే లభించలేదు.

ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ ఏం చేయబోతున్నారనేది ఆసక్తి రేపుతోంది. సూరత్ కోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ హైకోర్టు లేదా సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నప్పటికీ అక్కడ విచారణ పూర్తయ్యేందుకు మరింత సమయం పట్టే అవకాశాలు లేకపోలేదు. ఆలోపు వచ్చే సార్వత్రిక ఎన్నికలు కూడా వస్తాయి.

# బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**విజయనగరం:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలైన పి.ఎం.జీవన్ జ్యోతి బీమా యోజన, పి.ఎం.సురక్ష బీమా యోజన పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ నాగ లక్ష్మి తెలిపారు. బ్యాంకు ఖాతాలు ఉన్న వారంతా ఈ బీమా పథకాలకు అర్హులేనని, జిల్లాలో ఉన్న హై రిస్క్ ప్రజలంతా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం బ్యాంకర్లతో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాల నమోదు పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పి ఎం జీవన్ జ్యోతి పథకం క్రింద 18 నుండి 50 సంవత్సరాల వయసు గలిగినవారు సం.నకు 436 రూపాయలను చెల్లిస్తే 2 లక్షల రూపాయలు ఇన్సురెన్సు వస్తుందని తెలిపారు. అదే విధంగా పి ఎం సురక్షా బీమా క్రింద 18 నుండి 70 సంవత్సరాల వయసు వారు 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాద బీమా క్రింద 2 లక్షలు వరకు చెల్లిస్తారని, ప్రమాదం లో అంగవైకల్యం కలిగిన వారికీ కూడా వర్తిస్తుందని పథకం వివరాలను వెల్లడించారు.

ఈ పథకాలలో నమోదు చేయడానికి ఈ నెల 1 నుండి జూన్ 30 వరకు ప్రతి గ్రామం లో ప్రత్యేక అవగాహనా సదస్సులు నిర్వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. లక్ష్యాలతో సంబంధం లేకుండా జిల్లాలో ఉన్న ఉపాధి కూలీలను, ఆటో డ్రైవర్లను, డ్వాక్రా మహిళలను , కల్లు గీత కార్మికులను, భవన కార్మికులను హై రిస్క్ ఉన్న రంగాల్లో పని చేస్తున్న వారందరిని ఈ పథకం క్రింద నమోదు చేయాలనీ సూచించారు. పథకం లో చేరడానికి కావలసిన డాక్యుమెంట్ల వివరాలు, ఫోటోలు, అర్హతలు తదితర అంశాల గురించి ముందు రోజే గ్రామాల్లో వాలంటీర్ల ద్వారా తెలియజేయాలని , మరుసటి రోజు నమోదు చేసుకోవాలని తెలిపారు. మండల స్థాయి లో ముందుగానే ఒక షెడ్యూల్ తాయారు చేసుకోవాలని , సచివాలయాల్లో, బ్యాంకు లలో ఈ షెడ్యూల్ ను ప్రదర్శించాలని తెలిపారు. మండల స్థాయి లో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి పూర్తిగా అవగాహన కలిగించాలని, తర్వాత గ్రామ స్థాయి లో క్యాంపు లు నిర్వహించాలని తెలిపారు. ప్రతి వారం ఈ నమోదు వివరాల నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో బ్యాంకర్లే కాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దీనితో పాటు బ్యాంకు అధికారులు జగనన్న తోడు, పంట రుణాల మంజూరు, పరిశ్రమలకు ప్రోత్సహించే రుణాల లక్ష్యాల పై కూడా దృష్టి పెట్టాలన్నారు.

ఈ సమావేశం లో ఎల్.డి.ఎం శ్రీనివాస రావు, నాబార్డ్ డి డి నాగార్జున , డి.ఆర్.డి.ఎ పి డి కళ్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ డా. అశోక్ కుమార్, డి.పి.ఓ శ్రీధర్ రాజు, డి.ఎల్.డి.ఓ నిర్మలా కుమారి, పలు బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** అగ్నిమాపక వారోత్సవాలు ముగింపు సందర్భంగా అగ్నిమాపకశాఖ గురువారం అగ్నిమాపక కేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి కె. సురేంద్రబాబు మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది కావున ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు అగ్నిప్రమాదలను సమర్థవంతంగా ఎదుర్కొనా లని చూసించారు ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని వంటగ్యాస్ ఉపయోగించే ముందుగా గాలి వెలుతురు ఉండేలా చూసుకోవాలి గ్యాస్ వినియోగించే ముందుగా 5.నిమిషాలు తలుపులు కిటికీలు తెరిసి ఉంచాలని తద్వారా అగ్ని ప్రమాదల నుండి తప్పించుకోవచ్చునని చూసించారు అలాగే గ్యాస్ బండ ఉండే చోట ఏవిధమైన ప్రమాదకరమైన వస్తువులు లేకుండా చూసుకోవాలని అన్నారు అలాగే వంట పని పూర్తి అవగానే గ్యాస్ రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని తద్వారా అగ్నిప్రమాదలను నివారించవచ్చునని అన్నారు ముఖ్యంగా అగ్నిమాపక అధికారివారి ఫోన్ నెంబర్ ప్రతీ ఒక్కరి దగ్గర ఉండాలని చూసించారు విద్యుత్తు వినియోగించే ముందు తగుజాగ్రత్తలు పాటించాలని తెలిపారు వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున తరసుగా బయట తిరగరాదని తరసుగా మంచినీరు మజ్జిగ తీసుకోవడం ద్వారా వడదెబ్బనుండి తప్పించు కోవచ్చునని అన్నారు ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది అంగన్వాడీ టీచర్స్ మరియు రిటైర్మెంట్ ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిజెపి కేంద్ర ప్రభుత్వాల వ్యతిరేకంగా విధానాలపై సిపియం ప్రచారం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర ప్రభుత్వం, బిజెపి విధానాలు పై ప్రచారం లో బాగంగా ప్రచార భేరీ జియ్యమ్మ వలస మండలం రావాడ రామబద్ర పురం గ్రామం లో సిపిఎం నాయకులు ప్రచారం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు ను ప్రవేటికరణ చేస్తున్నారని అన్నారు , కార్మికుల హక్కులు కాలరాస్తున్నారాని అన్నారు, ప్రభుత్వ రంగ సంస్థలు ను ప్రవేటు వారికి అమ్మివేసి రిజర్వేషన్ లు లేకుండా చేస్తున్నారని అన్నారు, మొత్తం వ్యవసాయం, భూములను అదానీ అంబానీ లు కు అప్ప చెప్పి , ఆహార భద్రత లేకుండా చేస్తున్నారని అన్నారు,1/70 చట్టాన్ని ఎత్తివేసి గిరిజనుల భూములు కార్పొరేట్ల కు అప్ప చెప్పడానికి చూస్తున్నారని జి ఓ నంబర్ 3 నీ ఎత్తివేశారు అని గిరిజన యువతకు ఉపాధి లేకుండా చేస్తున్నారని , ఉపాధి హామీ పథకం కు నిధులు తగ్గించి ఎత్తివేయడం కి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు, పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు పెంచుతున్నారు అని అన్నారు, రాష్ట్ర విభజన సమయం లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని అన్నారు, బిజెపి దేశానికి, రాష్ట్రానికి ఇంత ద్రోహం చేస్తుంటే మన రాష్ట్రం లో ఉన్న టి డి పి, వైసిపి, జనసేన పార్టీ లు బిజెపి పై పోరాటం చేయరని అన్నారు ఇప్పటికైనా ప్రజలు బిజెపి కేంద్ర ప్రభుత్వం విధానాలు కు వ్యతిరేఖంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొల్లి గంగు నాయుడు , బి. మోహన్ రావు, గొరపాడు సోమయ్య పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో అసలు ముద్దాయి జగనే : నక్కా



మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో అసలు ముద్దాయి సీఎం జగన్ అని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు ఆరోపించారు. భాస్కర్ రెడ్డి, అవినాశ్ రెడ్డి పేర్లు బయటకు వచ్చాయని, జగన్ ప్రమేయం త్వరలోనే వెల్లడవుతుందన్నారు.

గురువారం గుంటూరులోని టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఆనంద్ బాబు కేక్ కట్ చేశారు. తర్వాత ఆయన మాట్లాడుతూ.. వివేకా హత్య కేసు విచారణ నుంచి ప్రజల దృష్టిని మరల్చడం కోసమే విశాఖలో కాపురం పెడతానని చెబుతున్నారని విమర్శించారు. ఎన్నికల తర్వాత జగన్ కాపురం ఎక్కడనేది ప్రజలు తేలుస్తారని హెచ్చరించారు.

“వివేకా హత్య ఎవరు చేయించారనేది అందరికీ తెలుసు. కడప జిల్లా ప్రజలైతే హత్య జరిగినప్పటి నుంచే ‘జగన్ చేయించారు’ అని చెబుతున్నారు. భాస్కర్ రెడ్డి, అవినాశ్ రెడ్డే చంపారని చెబుతున్నారు. వారం పది రోజుల నుంచి మొత్తం బయటికి వస్తున్నాయి. ఒక్కొక్కరు జైలుకు వెళ్తున్నారు. భాస్కర్ రెడ్డి, అవినాశ్ రెడ్డి ఎవరు? అసలు ముద్దాయి జగన్ మోహన్ రెడ్డి” అని ఆరోపించారు.

“బ్రహ్మాండమైన క్రైమ్ థ్రిల్లర్ ఇది. క్లైమాక్స్ జగన్ దగ్గర ఆగాలి. కానీ అలా జరక్కుండా ఆపుతున్నాడు. రెండు నెలల నుంచి ఢిల్లీ ప్రదక్షిణలు చేస్తు న్నాడు. విచారణలను అడ్డుకునేందుకు అడ్డగోలుగా కోర్టుల్లో పిటిషన్లు వేయిస్తున్నారు” నక్కా ఆనంద్ బాబు మండిపడ్డారు.

“నువ్వు కాపురం విశాఖపట్నంలో పెట్టుకో, తాడేపల్లిలో పెట్టుకో, ఇడుపులపాయలో పెట్టుకో.. బెంగళూరులో కూడా పెట్టుకో. నాలుగు చోట్ల నాలుగు కాపురాలు పెట్టుకో. ఎవరు వద్దన్నారు. రాజధానిని మార్చొద్దని హైకోర్టు ఏనాడో చెప్పింది. సుప్రీంకోర్టులో పెండింగ్ ఉండగా.. నువ్వు విశాఖకు వెళ్తానని చెబుతున్నావు” అని అన్నారు. “ఎన్నికలయ్యాక నువ్వు ఎక్కడ కాపురం పెట్టాలో ప్రజలు నిర్ణయిస్తారు. 12 కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్నావు. మీ బాబాయ్ హత్య కేసు కూడా ఉంది. ఎన్నికల్లోపు విచారణలు పూర్తయితే.. నువ్వు ఎక్కడ కాపురం పెట్టాలో సీబీఐ తేలుస్తుంది” అని చెప్పారు.

# బహిరంగ కార్యకలాపాలపై దాడులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పోలీస్ కమిషనర్ శ్రీ Dr. సి.యం త్రివిక్రమ వర్మ, ఐ.పీ.ఎస్., వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది ఏప్రిల్ 19 న ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు (T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

నగరంలో పలు ప్రాంతాలలో 48 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరినామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్సెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.


బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 80 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 46 కేసులు నమోదు చేయబడ్డాయి, ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1884 కేసులు నమోదు చేశారు. ఆటో వయోలెషన్ కేసులు 196, RTC Bus వయోలెషన్ కేసులు 02 నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా ?? యాప్ పట్ల అవగాహన కల్పించి, 95 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం,దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బందో బస్తె నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

**Hospitals in Visakhapatnam (Vizag)**
**Hospital & Address with Phone Numbers**

**King George Hospital:**
Maharanipeta, Visakhapatnam – 530002, Tel: 0891-2564893
**Govt. Victoria Hospital:**
Chengalarao peta, Visakhapatnam. Tel: 0891-2562637
**Apollo Hospitals:**
Waltair Main Road Ram Nagar, Visakhapatnam – 530002. Tel: 0891 272 7272
**Abhaya Hospital:**
KGH Down, Visakhapatnam -2. Tel: 0891-2703444, 2703555
**A N Beach Hospital:**
#15-9-13/24, Krishna Nagar Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 326 8080, 0891 326 3339, 9849447777
**Anupama Surgical & Children Hospital:**
Dwaraka Nagar 3rd Lane, Visakhapatnam – 530016. Tel: 0891-666 2122, 274 8811, 9848193004
**Aditya Multicare Hospital:**
#18-1-33, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-256 6664, 9542220555, 9949877717
**Apoorva Hospital:**
#50-17-62, Rajendra Nagar, Seethammapeta, Visakhapatnam.
Tel: 0891-2747436, 2701258
**Bharathi Hospital:**
#14-24-1, Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 252 6500, 7093772862
**CARE Hospitals:**
Ramnagar Main road, Visakhapatnam – 530002. Tel: 0891 304 1444
**Manipal Hospital Vishakhapatnam:**
#15-2-8 / A, Near Century Club Maharanipeta, Visakhapatnam – 530002.
**OMNI RK Super Specialty Hospital:**
Opp: Lions Club, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam – 530002.
Tel: 0891 308 0300
**Padmasri Hospital:**
#49-48-16 / 5, NH- 5, Akkayyapalem, Visakhapatnam – 530016.
Tel: 0891 273 4747, 656 4747
**Seven Hills Hospital:**
Rockdale Layout, Waltair Main Road, Visakhapatnam – 530002.
Tel: 0891 667 7777, 9393110402
**Samudra Hospitals:**
Andhra Bank, KGH Down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-253 3955, 9492533955, 9848133660
**Sraddha Hospital:**
#14-37-45, Near Collector Office Jn., Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-279 7878, 271 6868
**Suraksha Health Park :**
#38-40-42 / 2, 104, Main Road, Marripalem, Visakhapatnam – 530018.
Tel: 0891 664 6666, 669 7777, 9295062622, 9295062636
**Vizag Hospital & Cancer Research Centre:**
MVP Sector- 7, P. No: 1, Visakhapatnam – 530017.
Tel: 0891 255 1811, 255 3212
**Kala Hospitals :**
Beside BVK Degree College Lane, Dwaraka Nagar, Visakhapatnam – 530016.
Tel: 0891 276 4748, 9849123546
**Kanaka Durga Nursing Home:**
#15-6-10A, Near Zillaparishaid, Visakhapatnam -2. Tel: 0891- 5567201, 2569865, 2566932
**Sagara Durga Hospital:**
#15-13-6, Krishna Nagar, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-252 6833
**Dr. Mangamma Hospital :**
#17-1-17, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-272 0077, 0891-272 0088, 8019131694
**Indus Hospitals :**
KGH down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 250 8881, 9848724365, 9948724365
**Mahatma Gandhi Cancer Hospital and Research :**
MVP Colony , Visakhapatnam – 530017.
Tel: 0891 287 8787
**Queens NRI Hospital :**
#50-53-14, Near Gurudwar Rd, Seethammadhara, Visakhapatnam – 530013.
Tel: 0891-282 7777
**Lazarus Hospitals :**
Waltair Main Rd, Opp: Vasan Eye Care, Ram Nagar, Visakhapatnam – 530002
Tel: 0891-2780780, 0891-278 4784
**Icon Krishi Hospitals:**
Near Bharat Heavy Plate & Vessels Ltd. Sheela Nagar, Visakhapatnam – 530012.
Tel: 8885542944, 8885542955, 8885542977
**MGR Hospitals:**
#8-4-32, Doctor's Colony Pedawaltair, Visakhapatnam – 530017.
Tel: 0891 275 5908, 9573247590
**R K Hospital:**
#26-16-7, Gajuwaka, Visakhapatnam – 530026. Tel: 9348423777
**Vivekananda Hospital:**
# 49-9-24 Akkayyapalem, Visakhapatnam – 530016. Tel: 0891 274 8353,
0891-275 0654
**Nikitha Hospital:**
Seethammadhara Junction, Visakhapatnam – 530013. Tel: 0891-250 1501,
271 9797, 271 9696
**Vaishnavi Hospital:**
2nd Lane, Collectorate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 252 6896, 395 4185, 9848191332
**Lata Hospitals :**
Gajuwaka, Visakhapatnam – 530026.
Tel: 0891-251 1351
Subham Prema Hospital:
#9-1-227, Opp: Ramatalkies Cinema Hall Jn., Visakhapatnam – 530003.
Tel: 0891-666 6655
**Pallavi Hospital:**
Maharanipeta, Visakhapatnam. Tel: 0891-2567735, 2567736

# ఆంధ్రప్రదేశ్ లో దొంగలు పడ్డారు: యనమల



అధికారంలోకి వచ్చాక అరాచకం తప్పించి అభివృద్ధి ఊసే ఎత్తని ముఖ్యమంత్రి జగన్.. ఎవరిని ఉద్ధరించడానికి విశాఖపట్నంలో కాపురం పెడతా అంటున్నారని తెలుగుదేశం పార్టీ (టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు మండిపడ్డారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని ఆయన ఆరోపించారు. నాలుగేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని తాడేపల్లి నేలమాళిగలు నింపుకున్నది చాల్లేదా? ఇప్పటికే మూడు రాజధానుల పేరుతో అమరావతిని చంపేశారు. విశాఖలో రాజధాని మాటున రూ.40 వేల కోట్లు కొల్లగొట్టారు. దోచుకున్నది సరిపోక మళ్లీ విశాఖలో కాపురం అంటున్నారా? మీరు మోపిన ధరల భారం, పన్నుల మోతతో పేదలు కడుపు నిండా తినే పరిస్థితిలేదని విమర్శించారు.

జే ట్యాక్స్ తో పారిశ్రామికవేత్తలు పారిపోయారు..

నాలుగేళ్ల పాలనలో కొత్త పరిశ్రమల ఊసే ఎత్తని ముఖ్యమంత్రి.. ఎన్నికలకు ఏడాది ముందు పోర్టులు, సదస్సుల పేరుతో హడావుడి చేస్తున్నారని యనమల ఆరోపించారు. జే ట్యాక్స్ చెల్లించలేక పారిశ్రామికవేత్తలు పారిపోయారు. ఉద్యోగాలు లేక యువత అల్లాడిపోతుంటే.. జాబ్ క్యాలెండర్ అంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ చేసిన అరాచకాలు చాలక విశాఖ వెళతారా? అని జగన్ ను నిలదీశారు. పేదల సంక్షేమం కోసం గత ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన పథకాలలో కొన్నింటిని రద్దుచేసి, మిగతా వాటి పేర్లు మార్చడం తప్ప మీరు చేసింది ఏముందని జగన్ ను ప్రశ్నించారు. కల్లబొల్లి మాటలతో ఇంకెన్నాళ్లు ప్రజలను మోసం చేస్తారని యనమల రామకృష్ణుడు నిలదీశారు.

**మంత్రుల ఆర్భాటపు ప్రకటనలు..**

ఓవైపు నిధులు లేక సంక్షేమ పథకాలు వాయిదా వేశామని చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి చెబుతుంటే, మంత్రులేమో రాష్ట్రానికి పెట్టుబడుల వరద అంటూ ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారని యనమల విమర్శించారు. సీఎం జగన్ అనాలోచిత నిర్ణయాలు, అసమర్థ పాలనతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిందని ఆరోపించారు. పథకాల మాటున భారీ అవినీతికి పాల్పడ్డారని, అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక పతనం అంచున నిలబెట్టింది జగనేనని ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ సర్కారు రూ.7 లక్షల కోట్లు అప్పు చేసిందని, దీంతో ఒక్కో కుటుంబంపై నాలుగున్నర లక్షల రుణభారం పడిందని ఆరోపించారు.

**కడప స్టీల్ ప్లాంట్ కు ఇప్పుడు మీరు చేసిందేంటి..?**

కడప స్టీల్ ప్లాంట్ కు గతంలో శంకుస్థాపన చేసి టీడీపీ ప్రభుత్వం భూములు కూడా కేటాయించింది. ఇప్పుడు మీరు కొత్తగా చేసింది ఏముందో చెప్పగలరా అంటూ ముఖ్యమంత్రి జగన్ ను ప్రశ్నించారు. జగన్ అసమర్థ పాలన వల్ల ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలో సగటు పౌరుడి కొనుగోలు శక్తి పడిపోయిందని యనమల రామకృష్ణుడు చెప్పారు.

గంజాయి రవాణాలో రాష్ట్రాన్ని అగ్రగామిగా చేశారు..

ఒకప్పుడు అన్నపూర్ణగా పేరొందిన ఆంధ్రప్రదేశ్ ను జగన్ ప్రభుత్వం గంజాయి రవాణాలో దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టిందని యనమల ఎద్దేవా చేశారు. పేదల బతుకును దుర్భరంచేసిన జగన్ తాడేపల్లి ప్యాలెస్ లో పబ్జీ ఆడినా, విశాఖలో కాపురం పెట్టినా ఎవరికీ ప్రయోజనం లేదన్నారు. జగన్ చేసే గిమ్మిక్కులను జనం నమ్మేస్థితిలో లేరని, ఎన్నికలు ఎప్పుడొస్తాయా ఎప్పుడు ఈయనను సాగనంపుదామా అని ఎదురుచూస్తున్నారని చెప్పారు. జగన్ స్వయంగా జనాల చుట్టు చక్కర్లు కొట్టినా ప్రయోజనం శూన్యమని, వచ్చే ఎన్నికల్లో జగన్ ఓటమి, టీడీపీ గెలుపు ఖాయమని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

# సేవల వికేంద్రీకరణతో ప్రజలకు అందుబాటులో పాలన



దేశ చరిత్రలోనే ప్రభుత్వ సేవలను, నేరుగా ప్రజల వద్దకే తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి సర్కార్ కే దక్కిందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.ఇందుకోసం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు.. ప్రజల నుండి విశేషమైన ఆదరణ లభిస్తుందన్నారు. వీటి ద్వారా లభ్యమవుతున్న సేవలు ద్వారా ప్రజల్లో సానుకూల దృక్పథం నెలకొందన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి,డి ఎం అండ్ హెచ్ ఓ, వ్యవసాయ శాఖ జెడి తో పాటు పలువురు జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సరుబుజ్జిలి మండలం మతలబుపేట, తెలుగు పేట గ్రామాల్లో సచివాలయాలు చక్కని సేవలు అందిస్తున్నాయన్నారు. అయినప్పటికీ ఆయా సచివాలయాల పరిధిలో ఉన్న గోనెపాడు,యరగాం గ్రామాలు సుదూర ప్రాంతంలో ఉన్నాయన్నారు.ఆయా గ్రామ ప్రజలకు సచివాలయ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేక.. ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాను పాల్గొన్నప్పుడు,పలువురు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించినట్లు తెలిపారు. మతలబుపేట,యరగాం గ్రామాలకు సచివాలయ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు చేపడతామని, సంబంధిత రాష్ట్ర స్థాయి అధికారులు తనకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ మేరకు సచివాలయ పరిధిలో పలు శాఖల కు సంబంధించిన సేవలను, రెండు గ్రామాలకు సంబంధించిన ప్రజలకు అందించేలా జిల్లాస్థాయి అధికారులుగా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు.గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు విశేషమైన సేవలతో పాటు, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు నేరుగా లభిస్తున్నాయన్నారు.వీటి ఏర్పాటు వలన అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ, పథకాలు పొందుతున్నారన్నారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని, దేశమంతా ఆంధ్ర రాష్ట్రం వైపు చూస్తోందని అన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పూర్తిస్థాయి సేవలు అందుతున్నాయన్నారు.ఈ సేవలను మరింత విస్తృతపరిచేలా జిల్లా వ్యవసాయ శాఖ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. వెల్నెస్ సెంటర్ల ద్వారా గ్రామస్థాయిలో ప్రాథమిక వైద్యం ప్రజలకు చేరువైందన్నారు. వైద్య సేవలను మరింత విస్తృత పరిచేలా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కోరారు.గ్రామ సచివాలయ పరిధిలో పారిశుద్ధ్యం నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ గృహ కల్పన,నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులను కోరారు. తన నియోజకవర్గ పరిధిలో ప్రతి శాఖకు సంబంధించిన సేవలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వాసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా గ్రామస్థాయిలో త్రాగునీటి కల్పన చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు. సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందిస్తున్న సేవలు, అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా

## నిక్షయ మిత్ర కార్యక్రమములో బాగంగా క్షయ వ్యాధి గ్రస్థులకు పౌష్టిక ఆహారం పంపిణి

**విజయనగరం:** నిక్షయ మిత్ర కార్యక్రమములో బాగంగా టి.బి వ్యాధి గ్రస్థులకు అధనముగా పౌష్టిక ఆహారం అందించుటకు కేంద్ర ప్రభుత్వం సూసనలు మేరకు దాతలు ఎన్.సి.ఎస్. ఛారిటబుల్ ట్రస్ట్ 53మంది పేషెంట్స్ కు మరియు విజయనగరం వాస్తవ్యులు శ్రీ మేక కాశి విశ్వేశ్వరుడు గారు 16 మంది పేషెంట్స్ కు మొత్తం ఇరువురు 69 మందికి పౌష్టిక ఆహారం అందించుటకు ఆర్థిక సహాయం అందించినారు. మొదటి విడతగా డిసెంబర్ 2022 లో పంపిణి చేయడం జరిగింది, రెండో విడతగా ఈ రోజు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో దాతలు శ్రీ నారాయణం నీరజ శ్రీ వల్లి, ఎన్.సి.ఎస్. ఛారిటబుల్ ట్రస్ట్ , శ్రీ మేక కాశి విశ్వేశ్వరుడు, డా. ఎన్ సూర్యనారాయణ, జిల్లా టిబి కంట్రోల్ ఆఫీసర్, కె ఆర్ డి ప్రసాదరావు, రెడ్ క్రాస్ ఛైర్మన్, కె. సత్యం, కార్యదర్శి , టి. రామారావు, కోశాధికారి, మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ రామానుజ 48వ స్తూపం వద్ద సస్టిపూర్తి ఉత్సవాలు... మణవాళ్ల అల్వరులు

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆచార్య కాటాక్షంతో గురువారం నాడు మన అందరి చేత మన ఉపమాక పెరుమాళ్ళు జరిపించుకోబోయే వేడుక శ్రీరామ స్థూపం 60 సంవత్సరముల వేడుక సత్య సంకల్పులుగా భావించే మన పెద్ద జీయర్ స్వామి వారిచే మన భాగ్యవ సాత్తు మన ఉపమాక కోవెలలో శ్రీరామ స్థూపం ప్రతిష్ఠించబడి 60 సంవత్సరములు అవుతున్న సందర్భంగా మరియు వారి జ్ఞాపకార్థంగా చిన్న వేడుక.మన దేశం మొత్తం మీద 108 ఈ శ్రీరామ స్థూపములు శ్రీ స్వామి వారు ప్రతిష్ట చేయగా అందులో మనది 48వ శ్రీరామ స్థూపము గా అక్కడ ఉన్న ఆధారాలను బట్టి తెలుస్తుంది.

ఈ కార్యక్రమములు ఉదయం 8.30గంటలకు ప్రారంభం అయ్యి మధ్యాహ్నము రెండు గంటల వరకు జరిగింది.


కార్యక్రమములో భాగంగా 1. ఉదయం శ్రీ సంక్షేప రామాయణం, శ్రీరామ రక్షా స్తోత్రము మరియు హనుమాన్ చాలీసా పారాయణం ఇవి అన్నీ కూడా శ్రీపతి స్తుతి మాల.

2. శ్రీ అన్నమాచార్యుల వారి ఒక శ్రీరామ సంకీర్తన

3. శ్రీమద్రామాయణం క్విజ్ ప్రోగ్రాం పైన తెలిపిన మూడు కార్యక్రమములు తరువాత యతిరాజ వింశతి: ఎక్కువ మార్లు పారాయణ చేసిన వారికి భాగవత సత్కార కార్యక్రమములు జరిగాయి

శ్రీమాన్ అళ్వార్ గారు - విజయనగరం వారు, వారి బృందం అధ్వర్యంలో ఎప్పటి లాగే యతిరాజ వింశతి: ఎక్కువ మార్లు పారాయణ చేసిన వారికి భాగవత సత్కార కార్యక్రమము

ఇప్పుడు శ్రీరామ స్థూపం 60 సంవత్సరముల పండుగ కార్యక్రమం మనం జరుపుకుంటున్నాం అని, ఈ కార్యక్రమంలో భాగవత సత్కార కార్యక్రమం కూడా జరుపుకుందామని వారికి తెలియజేయగా వారు కూడా వారి సుముఖతను వ్యక్త పరిచారు. ఈ భాగవత సత్కారము అందుకొనుటకు మీరు ఎంతో ఇష్ట పూర్వకముగా పారాయణ చేసిన దానికి ఫలితం గా మన ఉపమాక క్షేత్రం లో అంతమంది భాగవతుల మధ్య లో సత్కారం అందుకుంటున్నారు. అది మీ భాగ్యం కదా అని కృష్ణ మాచార్యులు అన్నారు. ఈ రోజు మన భాగ్యం ఏమిటంటే ఒకటి శ్రీరాముల వారి విషయంలో కార్యక్రమం... రెండవది స్వామి శ్రీ రామానుజుల వారి విషయంలో కార్యక్రమం... (త్రేతా యుగంలో లక్ష్మణస్వామి కదా! ఈ కలి యుగము లో మన శ్రీ రామానుజుల వారు) పెరుమాళ్ళ మరియు ఆచార్యుల విషయం లో కైంకర్యం ఒకేసారి మనము జరుపుకుంటున్నాము.అది కూడా స్వామి భగవద్రామానుజుల వారి వార్షిక తిరునక్షత్ర ఉత్సవముల మధ్యలో ఈ కార్యక్రమం జరుపుకుంటున్నాము అని మన శ్రీవైష్ణవ సంప్రదాయం కోవెలలలో ఈ పది రోజులు స్వామి భగవద్రామానుజుల వారి విషయంలో విశేషమైన కార్యక్రమాలు జరుగుతూ ఉంటాయి. మనకు ఈసారి ఈ రూపం లో ఈ కార్యక్రమం జరుగుతుందని సుభాష్ తెలిపారు ఎప్పటిలాగే మనము స్వామి భగవద్రామానుజుల వారి వార్షిక తిరునక్షత్రం ఈనెల 25 నాడు వచ్చింది కాబట్టి ఆ రోజు మరల అవకాశం ఉన్న వారందరూ కూడా కలిసి స్వామి భగవద్రామానుజుల వారి విషయంలో స్తోత్ర పారాయణములు విశేషం గ జరిగాయాన్ని శర్మ మాస్టర్ అన్నారు ఆయన మంచి భక్తి గీతాలను




ఆలపించారు

ఈ కార్యక్రమంలో భక్తులు మరియు భాగవతులు పాల్గొని ప్రసాదం స్వీకరించి, పెరుమాళ్ళ మరియు ఆచార్య కృపకు పాత్రులు అయ్యారని అల్వరులు దీవెనలు అందించారు

ఈ కార్యక్రమమునకు విచ్చేసిన వారికి కుటుంబమునకు ఒకటి చొప్పున "శ్రీ రామాయణ సౌరభము" అనే గ్రంథం పుస్తక ప్రసాదముగా ఇవ్వడం జరిగిందని మనకు ఈ గ్రంథమును అందించిన వారు శ్రీమాన్ నందనంపాటి చిన్న వీరాంజనేయులు - హైదరాబాద్ వారు వారికి మన అందరి తరుపున అనేకానేక దాసోహాలు సమర్పించు కుంటున్నాము అని దాసుడు నక్కపల్లి వాస్తవ్యులు నున్న సుభాష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో హైదరాబాద్ వాస్తవ్యులు పవన్ కుమార్ వారి మిత్రులకు స్థానిక ఉపమాక దేవాలయం వారు శేషచార్యులు తదితరులు సహాయం సహకారం అందించారని వాళ్ళకు శతకోటి వందనాలు సమర్పించికుంటున్నాం అని వారన్నారు.ఈ కార్యక్రమం లో భగవత్ బంధువులు కూర్మన్నపాలెం, వేంపాడు, డి ఎల్ పురం, జానకయ్య పేట, నక్కపల్లి, ప్రత్తిపాడు ఉపమాక తదితర గ్రామాల నుండి వచ్చి దేవుని కృప కు పాత్రులు అయి తీర్థ ప్రసాదం లు స్వీకరించారు.

## బొట్టు పెట్టుకుంటే అందం పెరగడమే కాదు.. ఆరోగ్యానికీ మంచిదే..!



బొట్టు పెట్టుకోవడం మన దేశ సనాతన సాంప్రదాయపు విశిష్ట లక్షణం. మన అమ్మమ్మలు, అమ్మలు.. పెద్ద కుంకుమ బొట్టు పెట్టుకుని నిండుగా కనిపించేవాళ్ళు. కాలం మారింది బొట్టు సైజ్ మారింది, కుంకుమను.. స్టిక్కర్స్ రీప్లేస్ చేశాయి. అమ్మాయిలు సాంప్రదాయ దుస్తులు ధరించినప్పుడల్లా.. లుక్ పూర్తి కావాలంటే చక్కని, అందమైన బొట్టు పెట్టుకోవాల్సిందే. బొట్టు పెట్టుకుంటే.. ముఖం వెలిగిపోతుంది, ప్రత్యేకమైన కళతో కనిపిస్తుంది. కేవలం అందంగా కనిపించడానికి, సంప్రదాయం కోసం బొట్టు పెట్టుకుంటారని చాలా మంది అనుకుంటారు. అయితే, ఆడవాళ్ల బొట్టు పెట్టుకోవడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయని అన్నారు.

మహిళలు తమ బొట్టు ధరించే.. స్థలాన్ని అజ్ఞా చక్రం అంటారు, ఇది మానవ శరీరంలో ఆరవ, అత్యంత శక్తివంతమైన చక్రంగా భావిస్తారు. బొట్టు పెట్టుకునేప్పుడు ఈ పాయింట్‌ను రోజుకు చాలా సార్లు ఒత్తుతాం. మానవ శరీరంలో వేల సంఖ్యలో నాడులుంటాయి. వీటన్నింటికీ కేంద్ర స్థానం అజ్ఞా చక్రం.. అంటే కనుబొమ్మల మధ్య స్థానం. ఈ స్థానంలోంచి ప్రాణశక్తి కిరణాలు ప్రసారం అవుతాయి. ఈ స్థానంలో కళ్లు, మెదడు, పిట్యూటరీ గ్రంధికి సంబంధించిన నాడులు ఉంటాయి.

మహిళలు బొట్టు పెట్టుకునేప్పుడు అజ్ఞాచక్రంపై ఒత్తుతూ ఉంటారు. స్టిక్కర్ ధరించేప్పుడు కూడా దాన్ని నర్దడం, సరిగ్గా పెట్టుకోవడం, తీయడం లాంటివి చేస్తుంటాం. దీని వల్ల ఆజ్ఞాచక్రం వద్ద ఒత్తిడి పడుతుంది. దీంతో నాడులు ఉత్తేజం అవుతాయి. పురుషులు బొట్టు పెట్టుకోలేరు కాబట్టి.. ఆ స్థానంలో కుంకుమ పెట్టుకున్నా, 100 సార్లు ఆ పాయింట్‌ను ప్రెస్ చేసినా అనేక ప్రయోజనాలు పొందవచ్చని అన్నారు.

**ఈ లాభాలు ఉంటాయి..** తలనొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సైనస్‌లను క్లియర్ చేస్తుంది. దృష్టిని, కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మీ చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. డిప్రెషన్‌ను నివారిస్తుంది. వినికిడి శక్తిని మెరుగుపరుస్తుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రతను పెంచుతుంది. అంతర్ దృష్టి, అవగాహనను మెరుగుపరుస్తుంది. ఒత్తిడితో కూడిన మైగ్రేన్ తలనొప్పిని తగ్గిస్తుంది.

## దోసకాయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది కానీ ..

దోసకాయ శరీరానికి చాలా ప్రయోజనకరమైన కూరగాయగా అధ్యయనాలలో వివరించబడింది. డీహైడ్రేషన్ సమస్యను తొలగించడం నుండి అనేక రకాల పోషకాలను పొందడం వరకు, దీనిని తీసుకోవడం ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఇందులో కేలరీలు, కొవ్వు, కొలెస్ట్రాల్ మరియు సోడియం తక్కువగా ఉన్నందున, ఇది అనేక ఇతర మార్గాల్లో మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

దోసకాయ వల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలను తెలుసుకునేందుకు చేసిన అధ్యయనాల్లో.. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఎంతో అవసరమయ్యే విటమిన్-కె, విటమిన్-డి వంటి పోషకాలు ఇందులో ఎక్కువగా ఉన్నాయని తేలింది. మధుమేహం నుండి గుండె జబ్బులు మరియు ఎముకలను ఆరోగ్యంగా ఉంచడం వరకు, దోసకాయ తీసుకోవడం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

ఇది కాకుండా, దాని హైడ్రేషన్ నాణ్యత పేగులను ఆరోగ్యంగా ఉంచడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి, మూత్రపిండాల్లో రాళ్ల నుండి మిమ్మల్ని రక్షించడానికి మీకు సహాయపడుతుంది. కానీ ఈ ప్రయోజనాలన్నీ కాకుండా, దోసకాయ కొన్ని దుష్ప్రభావాలను కూడా కలిగి ఉంటుందని మీకు తెలుసా, దాని కారణంగా మీరు ఆందోళన చెందవలసి ఉంటుంది. దోసకాయ తినడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు దుష్ప్రభావాల వల్ల కలిగే నష్టాలు ఏమిటో తెలుసుకుందాం..

దోసకాయలో అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి: దోసకాయలో నీటితోపాటు పీచు, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయని ఆహార నిపుణులు సూచిస్తున్నారు. ఇది కాకుండా, ఇందులో అనేక రకాల విటమిన్-బి, విటమిన్ ఎ మరియు యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి, ఇవి శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే సమస్యల నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడతాయి.

మీరు రాత్రిపూట దోసకాయ తింటే సమస్యలు పెరుగుతాయి 1. రాత్రిపూట దోసకాయ తినడం వల్ల కఫ దోష సమస్య పెరుగుతుంది. ఎందుకంటే దోసకాయలో నీటి పరిమాణం ఎక్కువగా ఉంటుంది. అంతే కాదు దీని ప్రభావం కూడా చల్లగా ఉంటుంది. రాత్రిపూట దోసకాయ తినడం వల్ల ఊపిరితిత్తులలో శ్లేష్మం పేరుకుపోవడంతో పాటు దగ్గు వచ్చే అవకాశం ఉంది.

మధుమేహం ఉన్నవారికి దోసకాయ తినడం మంచి ఆహారం అని పరిశోధకులు కనుగొన్నారు. మధుమేహాన్ని నియంత్రించడంలో మరియు దాని ప్రమాదాలను నివారించడంలో దోసకాయ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడే పదార్థాలను కలిగి ఉంటుంది. దోసకాయ తొక్కలు ఎలుకలలో మధుమేహ లక్షణాలను నిర్వహించడంలో సహాయపడతాయని ఒక అధ్యయనం కనుగొంది. దీనికి కారణం ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు. ఇది కాకుండా, దోసకాయలో ఉండే పొటాషియం మరియు మెగ్నీషియం హృద్రోగులకు సరైన ఆహారంగా చేస్తుంది.



2. రాత్రిపూట దోసకాయ తినడం కూడా నిషేధించబడింది ఎందుకంటే ఇది మీ ప్రేగు కదలికపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంది, దీని కారణంగా మీ నిద్రకు అంతరాయం ఏర్పడవచ్చు మరియు తరచుగా మూత్రవిసర్జన కూడా సంభవించవచ్చు. దోసకాయ రాత్రిపూట శరీరానికి చల్లదనాన్ని కలిగిస్తుంది మరియు కఫ దోష సమస్యను పెంచుతుంది. మొత్తంమీద, మీరు రాత్రిపూట దోసకాయను తినకుండా ఉండటానికి ప్రయత్నించాలి.

కీరదోసకాయలో విటమిన్ కె ఉండటం వల్ల చాలా ప్రత్యేకత ఉందని, అయితే దోసకాయను ఎక్కువగా తినడం వల్ల శరీరంలో ఈ విటమిన్ పరిమాణం పెరుగుతుందని, దాని వల్ల రక్తం గడ్డకట్టే ప్రమాదం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. రక్తాన్ని పలచబరిచే మందులను తీసుకునే వ్యక్తులు వైద్యుడిని సంప్రదించకుండా ఎక్కువ మొత్తంలో దోసకాయను తీసుకోవడం మానుకోవాలి. విటమిన్-కె రక్తం గడ్డకట్టడానికి అవసరమైనదిగా పరిగణించబడుతుంది.

దోసకాయ తినడం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ కొన్ని సందర్భాల్లో, దోసకాయలు తినడం కూడా హాని కలిగిస్తుంది. ఉదాహరణకు, మొక్కలపై క్రిమిసంహారక మందులను అధికంగా ఉపయోగించడం వల్ల, దోసకాయను పొట్టుతో కలిపి తినడం కొన్నిసార్లు హానికరం. అందుకే పొట్టు తీసిన తర్వాత తినండి లేదా దోసకాయను వేడి నీటితో బాగా కడగాలి. ఇది దోసకాయను మరింత సురక్షితంగా చేస్తుంది.

సైనసైటిస్‌తో బాధపడేవారికి దోసకాయ మంచిది కాదు. దీని వెనుక కారణం దోసకాయ చల్లగా ఉంటుంది మరియు ఇది సైనసైటిస్‌తో బాధపడేవారిలో అసౌకర్యాన్ని పెంచుతుంది.

గర్భిణీ స్త్రీలు దోసకాయలను ఎక్కువగా తినడం ద్వారా అజీర్ణం లేదా అజీర్ణం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. అలాగే, దోసకాయలో అధిక మొత్తంలో నీరు ఉండటం వల్ల, గర్భిణీ స్త్రీలు కూడా తరచుగా మూత్రవిసర్జనకు గురవుతారు.

దోసకాయలు కుకుర్బిటాసిన్లు మరియు టెట్రాసైక్లిక్ ట్రైటెర్పెనాయిడ్స్ అనే విషపూరిత సమ్మేళనాలను కూడా కలిగి ఉంటాయి. ఇది కొన్నిసార్లు దోసకాయకు చేదు రుచిని ఇస్తుంది. ఈ విషపూరిత సమ్మేళనం తగినంత పెద్ద పరిమాణంలో శరీరంలోకి ప్రవేశిస్తే, అది తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది.

దోసకాయలో పొటాషియం అధికంగా ఉండటం వల్ల కడుపు నొప్పి మరియు కిడ్నీ సమస్యలు వస్తాయి.

దోసకాయ తినడానికి సరైన సమయం ఏది? దోసకాయ తినడానికి సరైన సమయం పగటిపూట. ఖాళీ కడుపుతో దోసకాయ తినడం ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే రోజంతా యాక్టివ్ గా, ఫ్రెష్ గా ఉండాలి. పగటిపూట దోసకాయ తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది మరియు కడుపు సమస్యలను కూడా నయం చేస్తుంది. అయితే, మీకు తరచుగా జలుబు, దగ్గు మరియు జలుబు వంటి సమస్యలు ఉంటే, రాత్రిపూట ఈ కూరగాయలను తినడం మానుకోండి.

## స్కిన్ పిగ్మెంటేషన్ నివారించడానికి టమోటో వాడండి



జిడ్డు చర్మం ఉన్నవారికి టొమాటో సహజ సౌందర్య పదార్థం. దీన్ని అప్లై చేయడం వల్ల చర్మంపై మొటిమలు తొలగిపోయి రంధ్రాలు కూడా చిన్నవిగా ఉంటాయి.

వంటగదిలో ఉండే టొమాటోలు కూరగాయల రుచిని పెంచడమే కాకుండా జిడ్డు చర్మానికి దివ్యౌషధంగా కూడా పనిచేస్తాయి. టొమాటోలు ఆస్ట్రింజెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి, ఇది అదనపు సెబమ్ ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఇది మీ మొటిమలను తగ్గించడంలో సహాయపడుతుంది.

టొమాటోస్ యొక్క గొప్పదనం ఏమిటంటే అవి చర్మం యొక్క ఓపెన్ రంధ్రాలను బిగించి, తద్వారా వైట్ హెడ్స్ మరియు బ్లాక్ హెడ్స్ ను తొలగిస్తాయి. కాబట్టి చర్మంపై ఉండే మొటిమలను త్వరగా ఎలా పోగొట్టుకోవాలో తెలుసుకోవాలంటే ఖచ్చితంగా టొమాటోలను ఈ విధంగా వాడండి...

1. దీన్ని ముఖంపై రుద్దండి మీకు రెసిపీని ప్రయత్నించడానికి సమయం లేకపోతే, మీరు ఈ సులభమైన పద్ధతిని ప్రయత్నించవచ్చు. మీరు చేయాల్సిందల్లా, తరిగిన టొమాటోని తీసుకుని, తేలికపాటి చేతులతో నేరుగా మీ మొటిమలపై రుద్దండి. దీని తరువాత, ఒక గంట ఇలాగే ఉంచి, ఆపై మీ ముఖాన్ని నీటితో శుభ్రం చేసుకోండి మరియు మాయిశ్చరైజ్ చేయండి.

ఇది ఎలా పని చేస్తుందో తెలుసుకోండి టొమాటోల్లో సిట్రిక్ యాసిడ్ మరియు మాలిక్ యాసిడ్ ఉంటాయి, ఈ రెండూ చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి మరియు చనిపోయిన చర్మ కణాలను తొలగించడం ద్వారా రంధ్రాలను అన్‌క్లాడ్ చేస్తాయి. ఈ విధంగా మీ చర్మం మెరుస్తూ మరియు మృదువుగా మారుతుంది.

2. టమోటోలో పెరుగు మరియు శెనగపిండిని కలపండి. మొటిమల కారణంగా, ముఖం యొక్క రంధ్రాలు పెద్దవిగా కనిపిస్తాయి. అటువంటి పరిస్థితిలో, టొమాటో రసంలో లాక్టిక్ యాసిడ్ కలిపితే, అది రంధ్రాలను తగ్గించడంలో సహాయపడుతుంది. అదే సమయంలో, శనగ పిండి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో సహాయపడుతుంది.

ఫేస్ ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలి ఒక గిన్నెలో, రెండు టేబుల్ స్పూన్ల టొమాటో గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ పెరుగు మరియు 1 టేబుల్ స్పూన్ శనగపిండిని జోడించండి. అన్ని పదార్థాలను బాగా కలపండి. ఈ ఫేస్ ప్యాక్‌ని శుభ్రమైన చర్మంపై అప్లై చేసి పొడిగా ఉంచండి. 20 నిమిషాల తర్వాత, కొద్దిగా నీటితో శుభ్రం చేసుకోండి. ఉత్తమ ఫలితాల కోసం వారానికి రెండుసార్లు ఇలా చేయండి.

3. టమోటాలతో దోసకాయలను ఉపయోగించండి టమోటాల మాదిరిగానే, దోసకాయలు కూడా రక్తస్రావ నివారిణి లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి చర్మం యొక్క pH బ్యాలెన్స్‌ను నిర్వహిస్తాయి. రెండింటినీ కలిపి చర్మంపై అప్లై చేయడం వల్ల ఆయిల్ ఉత్పత్తి తగ్గుతుంది మరియు మొటిమలను నివారిస్తుంది.

ఫేస్ ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలి టమోటాలు మరియు దోసకాయలను తురుము మరియు వాటి రసాన్ని తీయండి. తర్వాత వీటిని కలిపి కాటన్‌తో ముఖానికి పట్టించాలి. దీన్ని టోనర్-కమ్-ఫేస్ ప్యాక్‌గా వారానికి రెండు లేదా మూడుసార్లు ఉపయోగించండి. అయితే దీన్ని ఎల్లప్పుడూ శుభ్రమైన చర్మంపై అప్లై చేసి అరగంట తర్వాత కడిగేయాలి.

## మీ కళ్లు, చర్మంలో ఈ లక్షణాలు కనిపిస్తే ప్లీజ్ అలర్ట్..



మానవ శరీరంలో ప్రతి అవయువం దాని పరిధి మేరకు శరీర రక్షణకు ఉపయోగపడుతుంది. అయితే మారిన జీవనశైలి, ఆహార అలవాట్ల కారణంగా కొన్ని రకాల వ్యాధులు ఇబ్బందిపెడుతుంటాయి. అయితే ఈ వ్యాధుల్లో అన్ని ప్రారంభ సమయంలోనే కొన్ని లక్షణాల వల్ల వాటిని గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటాం. అయితే మానవ శరీరంలో అతి ముఖ్యమైన అవయువమైన లివర్ విషయంలో మాత్రం అలా జరగదు. ఎందుకంటే లివర్ సగం కంటే ఎక్కువ డ్యామెజ్ అయిన తర్వాతే మనకు లక్షణాలు తెలుస్తాయి. ఆ సమయం నుంచే చికిత్స తీసుకోవడం ప్రారంభించాల్సి వస్తుంది. ప్రపంచ లివర్ దినోత్సవం సందర్భంగా లివర్ సమస్యల గురించి ఓ సారి తెలుసుకుందాం. హెపటైటిస్ ఏ, హెపటైటిస్ బి, లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఎఎఫ్ఎల్‌డి) వంటి వ్యాధులు ఈ మధ్యకాలంలో బాగా పెరుగుతున్నాయి. డబ్ల్యూహెచ్ఓ అంచనా ప్రకారం 1990 నుంచి 2017 మధ్యకాలంలో కాలేయ క్యాన్సర్ కేసులు దాదాపు 100 శాతం పెరిగాయి. వీటిలో మూడింట రెండు వంతులు వైరల్ హెపటైటిస్‌కు కారణమయ్యాయని నిపుణులు చెబుతున్నారు. అయితే కాలేయ వ్యాధి తీవ్రంకాక ముందే కొన్ని లక్షణాల వల్ల వాటిని వెంటనే గుర్తించవచ్చని నిపుణులు చెబుతున్నారు. కాలేయ వ్యాధి ఉన్న వారికి చర్మం, కళ్లల్లో కలిగే మార్పులను బట్టి అంచనా వేయవచ్చు.


**కామెర్లు:** కామెర్లు అని పిలిచే ఈ వ్యాధి కాలేయ సమస్య ఉన్నవారికి వస్తుంది. ఈ వ్యాధి వచ్చిన వారి చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారిపోతాయి. కాలేయం రక్తం నుంచి బిల్‌రుబిన్‌ను శుద్ధి చేయలేకపోతే ఈ వ్యాధి వస్తుంది. పాత ఎర్ర రక్త కణాలు విచ్ఛిన్నమైనప్పుడు బిల్‌రుబిన్ వ్యర్థ ఉత్పత్తిగా మారుతుంది. కాలేయం ఆరోగ్యంగా ఉంటే బిల్‌రుబిన్‌ను విచ్ఛిన్నమై, పిత్తంలో విసర్జిస్తుంది.

**స్పైడర్ ఆంజియోమాస్:** స్పైడర్ ఆంజియోమాస్ అనేది ముఖం, మెడపై కనిపించే చిన్న, ఎర్రటి సాలీడు లాంటి రక్తనాళాలు. ఈస్ట్రోజెన్ స్థాయిలు పెరగడం వల్ల ఇవి సంభవిస్తాయి. ఇది కాలేయ వ్యాధి ఉన్నవారిలో సర్వ సాధారణం. కాలేయం హార్మోన్ల జీవక్రియకు బాధ్యత వహిస్తుంది. అయితే అది దెబ్బతిన్నప్పుడు ఈస్ట్రోజెన్ స్థాయిలను పెంచుతుంది.

**పామర్ ఎరిథీమా:** పామర్ ఎరిథీమా ఉన్నవారి అరచేతులు ఎర్రగా మారతాయి. ఇది కాలేయ వ్యాధికి సంకేతం కావచ్చు. ఎందుకంటే ఇది అరచేతులకు రక్త ప్రవాహం పెరగడం వల్ల వస్తుంది. ముఖ్యంగా కాలేయంలో టాక్సిన్స్ ఏర్పడడం వల్ల ఈ పరిస్థితి వస్తుందని చాలా మంది వైద్యుల నమ్మకం.

**కళ్ల కింద నల్లటి వలయాలు, మొటిమలు:** కళ్ల కింద నల్లటి వలయాలు, మొటిమలు వస్తే కాలేయ వ్యాధికి సంకేతంగా భావిస్తారు. ఎందుకంటే అవి తరచుగా పేలవమైన కాలేయ పనితీరు వల్ల సంభవిస్తాయి. రక్తం నుంచి వ్యర్థాలను ఫిల్టర్ చేయడానికి కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. అలా చేయలేనప్పుడు, అది శరీరంలో టాక్సిన్స్ పేరుకుపోవడానికి దారితీస్తుంది. దీంతో కళ్ల కింద నల్లటి వలయాలు, అలసట, బలహీనత వంటి ఇతర లక్షణాలు కనిపిస్తాయి.

## నిగనిగలాడే ముఖం కావాలంటే ఆలివ్ ఆయిల్ ఇలా వాడాల్సిందే



అందం సగం ఆరోగ్యం. అందుకే అందాన్ని కాపాడుకోవడంలో చర్మ సౌందర్యం లేదా చర్మ పరిరక్షణ చాలా అవసరం. ఇటీవలి కాలంలో ప్రధానంగా ఉన్న సమస్య కూడా ఇదే. చాలామంది ఈ సమస్యతో బాధపడుతున్నారు. మార్కెట్‌లో లభించే కెమికల్ ఉత్పత్తులు కాకుండా సహజసిద్ధమైన చిట్కాలతో చర్మాన్ని అందంగా, నిగనిగలాడేలా కాపాడుకోవచ్చు.

ఇటీవలి కాలంలో దాదాపు అందరూ ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒకటి చర్మం పాలిపోయినట్టుండటం, నిర్జీవంగా ఉండటం. దీనివల్ల చర్మ సౌందర్యం దెబ్బతింటున్నది. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు మార్కెట్‌లో లభించే వివిధ రకాల ఉత్పత్తులు వినియోగిస్తుంటారు. అయితే సహజసిద్ధమైన కొన్ని చిట్కాలతో చర్మ సౌందర్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. చర్మాన్ని ఆరోగ్యంగా చేసేందుకు ముఖంపై నిగారింపు కోసం జైతూన్ ఆయిల్ అద్భుతంగా ఉపయోగపడుతుంది. జైతూన్ ఆయిల్ ఎలా వినియోగించాలో తెలుసుకుందాం..

**జైతూన్ ఆయిల్-పెరుగు:** జైతూన్ ఆయిల్‌తో పెరుగు కలిపి ముఖానికి రాసుకుంటే ముఖంపై ఉంటే డార్క్ సర్కిల్స్ దూరమౌతాయి. చర్మానికి నిగారింపు కూడా వచ్చి చేరుతుంది. రోజూ క్రమం తప్పకుండా రాస్తే చర్మం నిగనిగలాడుతుంది.


ప్రకృతిలో లభించే సహజసిద్ధమైన యాంటీ బయోటిక్ పసుపుని జైతూన్ ఆయిల్‌తో కలిపి రాయడం వల్ల ముఖంపై నల్లని మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. అయితే వారానికి కనీసం రెండుసార్లు ఇలా చేయాల్సి ఉంటుంది.

**జైతూన్ ఆయిల్-నిమ్మకాయ:** జైతూన్ ఆయిల్‌తో పాటు నిమ్మరసం కలిపి ముఖానికి రాసుకుంటే డార్క్ స్పాట్స్ తగ్గిపోతాయి. దాంతోపాటు ముఖంపై ఉండే వ్యర్థాలు కూడా తొలగిపోతాయి. ముఖం క్లీన్ అవుతుంది.

**జైతూన్ ఆయిల్-తేనె:** జైతూన్ ఆయిల్‌తో పాటు తేనె కొద్దిగా కలుపుకుని తాగడం వల్ల చర్మానికి నిగారింపు వస్తుంది. చర్మం బ్రైట్‌గా మారుతుంది. ముఖానికి రాసుకున్న తరువాత కాస్సేపు ఉంచి అప్పుడు నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. దీనివల్ల ముఖం నిగనిగలాడనుంది.

## తొక్కే కదా అని విసిరిపారేస్తున్నారా..?

వేసవిలో మామిడి పండ్లు తిననివారుండరేమో. సాధారణంగా మామిడి పండ్లను తిని పైన ఉండే తొక్కను పారేస్తుంటాం. ఇకపై అలా చేయవద్దంటున్నారు సౌందర్య నిపుణులు. మామిడి పండులోని పోషకాల గురించి అందరికీ తెలిసే ఉంటుంది. ఐతే మామిడి తొక్కలో కూడా ఎన్నో పోషకాలుంటాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మామిడి తొక్క చర్మ సంరక్షణలో ఎంతో మేలు చేస్తుంది. మామిడి తొక్కలో విటమిన్ సి చర్మం మెరిసిపోయేలా చేసి, యవ్వనంగా మార్చే గుణం కలిగి ఉంటుందట. మామిడిపండు తొక్కను క్రమం తప్పకుండా చర్మంపై మర్దనా చేస్తే ముఖంపై నల్ల మచ్చలు తొలగిపోవడమేకాకుండా చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. మామిడి తొక్కలో ఉండే తేమ చర్మానికి సహజ మాయిశ్చరైజర్‌లా పని చేస్తుంది. వేసవిలో చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది.



**యాంటీ ఏజింగ్:** మామిడి తొక్కలో యాంటీఆక్సిడెంట్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఇది చిన్న వయసులోనే వృద్ధాప్య సంకేతాలను దరిచేరకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది చర్మాన్ని యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది.

**యాంటీ బాక్టీరియల్ లక్షణాలు:** మామిడి తొక్కలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇవి చర్మంపై మొటిమలు పెరగకుండా నిరోధిస్తాయి. మొటిమల కారణంగా ముఖంపై ఏర్పడే నల్లటి మచ్చలు, వాపులను తొలగించడంలో సహాయపడుతుంది.

## పలు కూలింగ్ అప్లయెన్సెస్ వ్యాప్తంగా బ్రాండ్ల నుంచి ఆఫర్లతో వినియోగదారుల కోసం సూపర్ కూలింగ్ డేస్ను ప్రకటించిన ఫ్లిప్కార్ట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫ్లిప్కార్ట్, తమ ప్రతిష్టాత్మక కార్యక్రమం సూపర్ కూలింగ్ డేస్''ను 21 ఏప్రిల్ నుంచి 26 ఏప్రిల్ 2023 వరకూ నిర్వహించబోతున్నట్లు వెల్లడించింది. సూపర్ కూలింగ్ డేస్ అనేది అనుకూలీకరించిన ఆఫరింగ్. దీనిద్వారా వినియోగదారులు విస్తృత శ్రేణిలో సెల్లర్లు మరియు బ్రాండ్ల నుంచి ఎంచుకునేందుకు సహాయపడుతుంది. వినియోగదారులు విస్తృత శ్రేణిలో అవకాశాలైనటువంటి ఇంధన సామర్థ్యం కలిగిన ఏసీలు, ఎయిర్ కూలర్లు, బీడీఎల్సీ మోటర్స్ (బ్రస్ డైరెక్ట్ కరెంట్ మోటర్) స్మార్ట్ ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్లు వంటివి గత కొద్ది సంవత్సరాలుగా ప్రజాదరణ పొందుతున్నాయి. తమ విద్యుత్ బిల్లులను తగ్గించుకోవడానికి తగిన మార్గాలనూ వీటిద్వారా వినియోగదారులు అన్వేషిస్తున్నారు. ఈ సూపర్ కూలింగ్ డేస్లో భాగంగా పలు ఆకర్షణీయమైన డీల్స్ను కూలింగ్ అప్లయెన్సస్పై సెల్లర్లు అందిస్తున్నారు. వినియోగదారులు అత్యంత ఆకర్షణీయమైన రీతిలో ఎక్స్ఛేంజ్ బోనస్లు, ఉచిత అన్ఇన్స్టాలేషన్స్, బ్యాంక్ మరియు ప్రీ పెయిడ్ ఆఫర్లను ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కూలర్లు మరియు ఫ్యాన్లపై పొందవచ్చు.

కూలింగ్ అప్లయెన్సస్లు, ముందుగానే వేసవి సీజన్ రావడంతో ఇప్పుడు తప్పనిసరిగా మారాయి. అన్ని రకాల కూలింగ్ అప్లయెన్సస్కు డిమాండ్ పెరిగింది. వీటిలో ఎయిర్ కండీషనర్లు, రిఫ్రిజిరేటర్లు, ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు వంటి వాటికి గణనీయంగా ఆదరణ పెరిగింది. వినియోగదారులు ఇప్పుడు అత్యాధునిక మరియు స్మార్ట్ సామర్థ్యాలు కలిగిన అప్లయెన్సస్ పై అధికంగా ఖర్చు చేస్తున్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-East-WAT-12-2023, తేదీ. 17.04.2023

పని పేరు: వాల్తేరు డివిజన్ నందు విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్, నౌపద, పర్లాకిమిడి & దామన్జోడి వద్ద 12 మీ వెడల్పు ఫుట్ ఓవర్ వంతెన ఒక్కొక్కటీ చొప్పున ఏర్పాటు చేయుట.

సుమారు పని విలువ: ₹ 46,30,78,563.20. బయానా: ₹ 24,65,400/-. పని పూర్తి చేయు కాలం: 12 (పన్నెండు) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 09.05.2023న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాసీయుటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్) వాల్తేరు

PR-73/O/23-24


# ప్రతి పల్లెలోనూ ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాలు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** నక్కపల్లి మండలంలోని వాడవాడల్లో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ చీఫ్ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి పల్లె లో ను పచ్చ జెండాలు తో పండగ వాతావరణం నెలకొంది ఉదయం నుండే కేకులు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారుబాణా సంచాలు కాల్చరు ముఖ్యంగా డిఎల్ పురం గ్రామంలో మండల నాయకులంతా ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు జిందాబాద్ కాబోయే ముఖ్యమంత్రి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గింజల లక్ష్మణరావు, శ్రీను, సత్యనారాయణ, అలాగే వేంపాడులో పల్లా రాంబాబు సింహాద్రి, బుజ్జి రాజు తదితరులు మజ్జిగ పంపిణీ చేశారు గొడిచర్లలో మాజీ వైస్ ఎంపీపీ రమణ ఆధ్వర్యంలోపీహెచ్ సి లో రొట్టెలు పాలు పంపిణీ చేశారు.నక్కపల్లి లో ను వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జోష్ తో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామం లో ఉత్సాహం గా పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువుగా ప్రభుత్వం

## 'గడపగడప'కు మన ప్రభుత్వంలో మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువుగా పనిచేస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. జీవీఎంసీ విలీన గ్రామాలైన ఎరుకువానిపాలెం, రాజుపాలెం గ్రామాలలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధి పత్రాలను అందజేశారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరించి, వారికి పెన్షన్ సక్రమంగా అందుతుందా? అని అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలు మంత్రి అమర్నాథ్ అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, కాలువలు, ఇంటింటికి కుళాయిలు కావాలని స్థానికులు అడిగారు. వీటిని వీలైనంత త్వరగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురాగా సంబంధిత సిబ్బందిని పిలిపించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

ఒక బాలుడు గుండె సంబంధ వ్యాధితో చాలాకాలంగా బాధపడుతున్నాడు. అతనికి రెండు పర్యాయాలు ఆపరేషన్ జరిగింది. అయినా వ్యాధి నయం కాకపోవడంతో మూడోసారి ఆపరేషన్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించాలని ఆ బాలుని తల్లి విజ్ఞప్తి చేయగా అందుకు మంత్రి స్పందించి దీనికి సంబంధించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంపై నమ్మకం ఉంచి ప్రజలు ఓట్లు వేశారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆయన పాలన సాగిస్తున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలవారు ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడ్డారని చెప్పారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఇలా ఉండగా ఎరుకువానిపాలెం గ్రామంలో 19.50 లక్షల రూపాయల బియ్యంతో సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు.

**శభాష్ 'కోటి' కార్యదీక్ష**

ఈ విలీన గ్రామాల సచివాలయ పరిధిలో కోటి అనే వికలాంగుడు గత నాలుగు సంవత్సరాలుగా వాలంటీర్ గా పని చేస్తున్నాడు. కనీసం లేచి నడిచే పరిస్థితిలేని కోటి విధులలో చేరినప్పటి నుంచి నిరాఘాటంగా సేవలు అందిస్తూ వస్తున్నాడు గురువారం ఎరుకువానిపాలెం, రాజుపాలెం గ్రామాలలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కూడా కోటి పాల్గొన్నాడు. లబ్ధిదారులకు అందించాల్సిన బ్రోచర్లను తన ద్విచక్ర వాహనంపై తీసుకువచ్చి తన తోటి వాలంటీర్లకు అందజేసి, అవి మంత్రి ద్వారా లబ్ధిదారులకు అందే విధంగా ఎక్కడికి ఎక్కడ జాగ్రత్తలు తీసుకున్నాడు. కోటి కార్యదీక్ష మంత్రి అమర్నాథ్ దృష్టిని ఆకట్టుకుంది. వెంటనే ఆయన కోటి వద్దకు వెళ్లి అతనిని అభినందించారు.

# జై భారత్ సత్యాగ్రహ దీక్ష నిరసన కార్యక్రమం విజయవంతం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అఖిల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు మల్లికార్జున ఖర్గే మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు గిడుగు రుద్రరాజు గారి ఆదేశాల మేరకు ఈరోజు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జై భారత్ సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు వంతల సుబ్బారావు ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో" లిఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ మరియు అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాచి పెంట శాంతకుమారి మాట్లాడుతూ భారతదేశం కోసం ప్రాణం అర్పించిన కుటుంబం మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ.గారి మనవడు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి కుమారుడు 2024 సంవత్సరంలో కాబోయే ప్రధానమంత్రి శ్రీ రాహుల్ గాంధీ గారిపై బిజెపి పార్టీ భయపడి కుంటి షాక్ తో పార్లమెంట్లో. దేశంలో ఉన్నరైతుల రుణమాఫీ చేయకుండా బడా బాబుల రుణాలను కోట్లు కోట్లు మాఫీ చేస్తున్నారని. అదేవిధంగా ఆదాన్ని. అంబానీలు. 20వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి లుటీ చేసినందుకు. అవినీతిని. పదే పదే పార్లమెంట్లో. ప్రశ్నిస్తున్నందుకు పార్లమెంట్లో గౌరవ ప్రధానమంత్రి సమాధానం చెప్పలేక మా ప్రియతమ నేత రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి సభ్యత్వాన్ని తొలగించి ఉత్తర్వులు జారీ చేశారు ఇది ముమ్మాటికి దుర్మార్గము దీనిని నిరసిస్తూ ఈరోజు పాడేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నినాదాలతో. జై రాహుల్ గాంధీ జై జైరాహుల్ గాంధీ నినాదాలతో మారు మోగింది నక్కలపుట్ నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయం పాడేరు వరకూ సుమారు మూడు కిలోమీటర్లు ర్యాలీగా వచ్చి నిరసన కార్యక్రమం చేపట్టి కలెక్టర్ కార్యాలయంలో శ్రీ రాహుల్ గాంధీ గారిపై అక్రమ కేసులు పెట్టింది ఎత్తివేయాలని జాయింట్ కలెక్టర్ గారికి వినతిపత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాడేరు అరకు నియోజకవర్గం నాయకులు వి గోపీనాథ్, వి సుందర్రావు,బి కృష్ణకుమారి,సిహెచ్. సాయి బాబా,కే ఆదినారాయణ. పి. రామారావు,కే పోతురాజు, పి. కాంతి రాజు, జె. వెంకట బాబు,జి పద్మ ,ఎస్ రాదలక్ష్మి, కే బలరాం, కుర్తాడి మత్య రాజు భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## కొత్తపాలెం మసీదు దగ్గర ముస్లిం సోదరుల కుటుంబాలకు రంజాన్ తోఫా నిత్యావసర వస్తువులు పంపిణీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రంజాన్ పండుగ ప్రేమ, శాంతి, దానగుణానికి నిదర్శనమని అన్నారు జనసేన నాయకులు.జనసేన పార్టీ 89వ వార్డు జనసైనికుల ఆధ్వర్యంలో అవినాష్, ఖాన్, హర్ష, విజయ్ ఆర్థిక సహాయంతో రంజాన్ పండుగ సందర్భంగా 91 మంది ముస్లిం సోదరుల కుటుంబాలకు కొత్తపాలెం మసీదు దగ్గర "రంజాన్ తోఫా"నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది.ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ డాక్టర్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, పశ్చిమ నియోజకవర్గం ముఖ్య నాయకులు పీలా రామకృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 92, 91, 56 వార్డ్ జన సైనికులు మరియు 89 వార్డ్ జన సైనికులు పాల్గొన్నారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 89వ వార్డు,పశ్చిమ నియోజకవర్గం జనసైనికులు ఎప్పుడు సేవా కార్యక్రమాలు ముందుంటారని. 91మంది పేద ముస్లిం కుటుంబాలను గుర్తించి వారికి జనసైనికులు ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందించడం జరిగిందని తెలియజేసారు.రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా భావిస్తారని క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనలు కలియిక రంజాన్ మాసం అన్నారు.మతాలను గౌరవించే నాయకుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వారి అడుగుజాడల్లో ముందుకు పోతూ సేవలందించడానికి జనసైనికులు, వీర మహిళలు వారితో పాటు మేమంతా కూడా ఎప్పుడూ ముందుంటారని డాక్టర్ సెల్ చైర్మన్ బొడ్డేపల్లి రఘు, పశ్చిమ నియోజకవర్గ నాయకులు పిలా రామకృష్ణ తెలిపారు.

## పశ్చిమ నియోజకవర్గంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గోపాలపట్నం మెయిన్ రోడ్ రామాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు , 89వ వార్డ్ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ , కలిసి పాల్గొన్న 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం

93వ వార్డ్ కార్పొరేటర్ రాపర్తి కన్న ఆహ్వానం మేరకు 93వ వార్డ్ ప్రహలపురంలో వెలసియున్న శ్రీశ్రీ శ్రీ రక్షణ నూకలమ్మ తల్లి వార్షిక పండగ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. 91వ వార్డ్ అధ్యక్షులు నరవ అనూష , 89వ వార్డ్ అధ్యక్షులు బొడ్డేడ విజయ్ , సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పిల్లల మాణిక్యం , సూరిశెట్టి శ్రీను, పోతల సతీష్ , తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సచివాలయ సేవలు ప్రదర్శించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గ్రామ, వార్డు సచివాలయాలలో సచివాల యాలలో లభిస్తున్న సేవలను ప్రదర్శించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య అన్నారు. జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సచివాలయం సేవలు అందరికి అందుబాటులో ఉండాలని ఆమె స్పష్టం చేశారు. తరసుగా వచ్చే ఫిర్యాదులను సీనియర్ ఆఫీసర్స్ తో సంప్రదించి సరైన రీతిలో పరిష్కరించాలని ఆమె ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుదారుల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం సి. ఎమ్. ఓ. ఆఫీస్ నుండి నేరుగా పిర్యాదుదారునికి ఫోన్ చేసి అభిప్రాయాన్ని తెలుసుకుంటామని, అభిప్రాయం సంతృప్తిగా లేకపోతే ఆడిట్ టీమ్ కి పంపించి క్షుణ్ణంగా పరిశీలించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ప్రతి సమస్యకూ సంతృప్తికర పరిష్కారం ఉండాలని అందుకు అనుగుణంగా ప్రయత్నించాలని ఆమె పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి జే. వెంకట్రావు, జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి.రఘురాం, సి.పి. ఓ పి. వీర రాజు, జిల్లా ఇమ్యూనిటి అధికారి డా. టి. జగన్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అమర్నాథ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ మురళీకృష్ణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి రూరల్ ఎస్పీగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన కె.వి.మురళీకృష్ణ రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. బుధవారం మిందిలోని మంత్రి అమర్నాథ్ క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ కలుసుకున్నారు. వీరిద్దరూ అనకాపల్లి రూరల్ జిల్లాలోని శాంతిభద్రతల అంశాలపై కొద్దిసేపు చర్చించుకున్నారు.

# వక్తృత్వ పోటీలు రేపు

## వికాస తరంగిణి రాష్ట్ర అధ్యక్షుడు వర్మ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ ధరిత్రీ దినోత్సవం సందర్భంగా వికాస తరంగణి అద్వర్యంలో మార్చి 20వ తేది నుండి ఏప్రిల్ 22వ తేది వరకు దాదాపు నెల రోజుల పాటు వివిధ ప్రాంతాలలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించామనిసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వర్మ వెల్లడించారు. ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఏప్రిల్ 22వ తేది శనివారం ఉదయం ఆరు గంటలకు ఆర్కే బీచ్ నుంచి ఏయూ కన్వేన్షన్ హాలు వరకు పాదయాత్ర చేస్తు, ప్రజలలో భూమిపై మన భాద్యతను గుర్తు చేస్తూ అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. తదుపరి డిగ్రీ, ఆపై విద్యార్థిని, విద్యార్థులకు నాలుగు విభాగాలలో పక్షులు అంతరించిపోకుండా రక్షించడం, దేవాలయాలలో పాలిథిన్ కావర్ల వాడకం, నిర్మూలన మన భూమి మన భాద్యతలో బాగంగా భవిష్యత్ తరాల కోసం వివిధ రకాల కాలుష్యాల నుండి భూ గ్రహాణ్ని రక్షించడం, వాతావరణంలో మార్పులు ఈ తరం ప్రజలకు సేంద్రియ వ్యవసాయం మరియి చిరు దాన్యాలపై అవగాహన విభాగాలలో వక్తృత్వ పోటీలు ఉదయం 9:30 గంటల నుంచి ఆంధ్రాయునివర్సిటీ సోషల్ ఎండ్ సైన్స్ డిపార్ట్ మెంట్, నాగార్జున హాస్టల్ ఎదుట నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా, 5 వేలు, 3 వేలు, 2 వేలు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఇవే కాకుండా నాలుగు విభాగాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించిన విజేతలకు మరలా నాలుగు విభాగాలలో వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.పది వేలు, ద్వితీయ బహుమతిగా రూ. ఆరు వేలు ఇవ్వడం జరుగుతుంది అని పేర్కొన్నారు. అదే రోజు అనగా 22వ తేదిన సాయత్రం లకు బీచ్ రోడ్డు AU కన్వేన్షన్ హాలులో పద్మభూషన్ అవార్డు గ్రహీత త్రిదండి చినశ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారికి వారిజ ఆశ్రమం, వికాస తరంగణి సభ్యులు సన్మాన కార్యక్రమం ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా సన్మానము వుంటుందన్నారు. అనంతరం వక్తృత్వ పోటీల విజేతలకు చిన జీయర్ స్వామివారి శ్రీ హస్తాలతో నగదు బహుమతి, ఉత్తమ సేంద్రియ రైతులకు పురస్కారాలు అందజేస్తామన్నరు. చివరిగా శ్రీ స్వామివారి అనుగ్రహ భాషణం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వికాస తరంగణి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరుగుతుంది అన్నారు. ఇంకా ఎవరైనా విద్యార్థిని, విద్యార్థులు పోటీలో పాల్గొన దలచిన వారు 9989819666, మరియు 7337411732 నెంబర్ లను సంప్రదించాలని ఆయన కోరారు. మీడియా సమావేశంలో వారిజ ఆశ్రమం కార్యదర్శి నారాయణ రెడ్డి, కోశాధికారి రామానుజం తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే వాసుపల్లి రంజాన్ కానుక

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పేద ముస్లీం సోదర కుటుంబాలకు విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ రంజాన్ కానుకను అందజేశారు. నేడు గురువారం తే 20-04-2023దీ న 39 వార్డ్ పరిధిలో వన్ టౌన్ షాదీఖానా లో ఒక్కో ముస్లిం కుటుంబానికి 2500 రూపాయలు చొప్పున రంజాన్ పండుగ సందర్భంగా ఆర్థిక సహాయం చేశారు. మొత్తం 30 కుటుంబాలకు గాను 75 వేల రూపాయలు తన సొంత నిధుల నుంచి ఎమ్మెల్యే అందజేశారు. దీంతో ఆయా ముస్లిం. కుటుంబాల్లో రంజాన్ పండుగ ఆనందం ముందుగానే వెల్లువిరిసింది. తమకు రంజాన్ కానుక ను నగదు రూపంలో అందించినందుకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తనకు ముస్లిం సోదరులతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు. తాను కోట వీధిలో పుట్టి పెరిగానని ఇక్కడ ముస్లీమ్ సోదరులతో బంధం తనచిన్న నాటి ను%శీ%డి ముడిపడి ఉందన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి అంటూ మత సామరస్యానికి ప్రతీకగా విశాఖ పాతనగరం నిలుస్తుంది అన్నారు. చిన్ననాటి నుంచి అలాగే కలిసిమెలిసి పెరిగానని ఆయన చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు . ముస్లిం సోదరులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. ముస్లిం సోదరుల అభ్యున్నతకు తనవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అందుకే ముస్లీమ్ సోదరుల సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం ముస్లిం ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ముస్లింలకు ఏ సమస్య వచ్చినా తాను ఎప్పుడు అందుబాటులోనే ఉంటారని మరోసారి తెలిపారు. ఇక్కడ మసీదు నిర్మించినప్పుడు తాను ఇటికలు మోసిన విషయాన్ని ఎమ్మెల్యే వాసుపల్లి గుర్తు చేసుకున్నారు .. అల్లా కరుణ ముస్లిం సోదరులు అండతో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచానన్నారు .. రానున్న ఎన్నికల్లో మరోసారి తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలి.

# సంత బయలు. గిరిజనుల నీటి కష్టాలు వెంటనే తీర్చండి మహాప్రభో



అరకులోయ, (విశాఖ సమాచారమ్): డుంబ్రిగూడ మండల కించుమండ పంచాయతీ ప్రధాన రహదారిలో గల. కించు మండ. సంత బయలు గ్రామం వద్ద. ఏపీ కాంగ్రెస్ పార్టీ ఆదివాసి చైర్ పర్సన్ మరియు అరకు వెళ్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీమతి పాచిపెంట శాంతకుమారి పర్యటనలో భాగంగా గిరిజన మహిళలు మంచినీటి కష్టాలు. ఎన్నో అవస్థ పడుతున్నారు. సుమారు రెండు కిలోమీటర్ల దూరం నుండి పారేగడ్డ వాగు వద్ద నుండి నీళ్లు తెచ్చుకుని త్రాగుతున్నారు దీనివలన అనేక రకాల జబ్బులు మలేరియా. టైఫాయిడ్. వైరల్ ఫీవర్ వంటి రోగాలతో బాధపడుతున్నారు. కూలి. నాలి. చేసి సంపాదించిన డబ్బు ఆసుపత్రులకే. దారపోస్తున్నాం . అన్ని గిరిజనులు వాపోతున్నారు. వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు వీరికి గిరిజన సమస్యలు పట్టట్లేదు. గిరిజన హక్కులు. చట్టాలు. గిరిజనులకు అన్యాయం జరుగుతుంటే గిరిజన వైసిపి నాయకులు. ఇంటింటికి జగనన్న స్టిక్కరింగ్ గ్యాంగ్ సంబరాలు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా వైసీపీ గిరిజన నాయకులు. గౌరవ ఎమ్మెల్యేలు. జెడ్పిటిసిలు. ఎంపీపీలు. ప్రజాప్రతినిధులు కళ్ళు తెరిచి గిరిజనుల సమస్యల మీద దృష్టి పెట్టాలి. అల్లూరి సీతారామరాజు జిల్లా. జిల్లా కలెక్టర్ గారు ఐటీడీఏ ప్రాజెక్టర్ అధికారి వారు మరియు డుంబ్రిగూడ మండల ఎం.పి.డి ఓ అధికారి వారు తక్షణమే స్పందించి ఈ సంత బయలు గ్రామంలో మంచినీటి సౌకర్యము తక్షణమే కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చట్టారి సాయిబాబా బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోర్ర పోతురాజు. అరకు వెళ్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయి మోహన్ రావు మహిళా కాంగ్రెస్. అరకువేలి మండల అధ్యక్షురాలు గొల్లూరి పద్మ సీనియర్ నాయకుడు బోయి రఘు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ 9వేలు చేయాలని బిక్షాటన చేసిన పెన్షనర్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కనీసం పెన్షన్ 9వేలు రూపాయలు చేయాలని ఈపీఎఫ్ పెన్షరలు అనకాపల్లి లో భిక్షాటన చేసి అనంతరం ఎంపీ డాక్టర్ శ్రీమతి బిశెట్టి వెంకట సత్యవతికి వినతిపత్రం అందజేయడం జరిగింది.

అనకాపల్లి ఆర్టీసీ డిపో ఎదురుగా పెన్షనర్లో భిక్షాటన చేసి అనంతరం అనకాపల్లి ఎంపీ డాక్టర్ బిశెట్టి వెంకట సత్యవతి ని ఆల పెన్షనర్స్ అండ్ రిటైర్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే పి కుమార్ జిల్లా అధ్యక్షులు కే దీనబంధు జిల్లా పెన్షనర్స్ అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ కలిసి భారతదేశవ్యాప్తంగా ఆల్ ఇండియా పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ఈపీఎఫ్ పెన్సర్స్ అపరిష్కృత సమస్యలపై భిక్షాటన చేసి పార్లమెంటు సభ్యులు కు రాజ్యసభ సభ్యులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుందని దేశవ్యాప్తంగా 77 లక్షల మంది ఈపీఎఫ్ పెన్షన్సరులు ఉన్నారని తమ సమస్యలు పరిష్క రించమని 8 సంవత్సరాల నుండి పోరా డుతున్న ,కొన్ని రాష్ట్రాల్లో హైకోర్టులో పెన్షన్ దారులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని, కార్మికులకు నెల కు సుమారు 1లక్ష 30వేలు జీతం వస్తున్నవారికి నెలకు వెయ్యి నుండి 4 వేలు రూపాయలు వరకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని ఒక ప్రక్క డీజిల్ గ్యాస్ విద్యుత్తు నిత్యవసర వస్తువులు ప్రతినెల ఆకాశమంత ఎత్తు పెరుగుతున్నప్పటికీ పెన్షన్ పెంచకపోవడం వల్ల చాలా ఇబ్బంది గురవుతున్నారని కావున కనీస పెన్షన్ 9 వేల రూపాయలు ఇవ్వాలని ,పెన్షనర్స్ కు ఆరోగ్య కార్డులు ,తెల్ల కార్డులు ,బస్సు ట్రైన్ ప్రయాణికులకు రాయితీలు ఇవ్వాలని డి ఏ పెంపు దల చేయాలని వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది.

డాక్టర్ బిశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ పెన్షనర్స్ కు పెన్షన్ పెంచకపోవడం వలన చాలా ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికే నా దృష్టికి రావడం జరిగిందని మీరు ఇచ్చిన వింతపత్రం మీద మా వైఎస్ఆర్సిపి ఎంపీలు రాజ్యసభ రాజ్యసభ సభ్యులతో కోఆర్డినేటర్ చేసే పార్లమెంటులో అడగడం జరుగుతుందని పెన్షనర్స్ కి తప్పక న్యాయం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

ఏపీ ఆర్ టి సి ఫన్సర్స్ నాయకులు విత్తనాల పోతిరాజు ఆర్ఇసిఎస్ పెన్షనర్స్ నాయకులు కట్ట పైడిరాజు పీర్లెస్ సంస్థ నాయకులు కాళ్ళ తేలి బాబు స్టీల్ ప్లాంట్ బెల్ షిప్ యార్డ్ డాక్ యార్డ్ ఫెన్షనర్స్ నాయకులు కణితి అప్పలరాజు బైరెడ్డి గుర్రప్ప పిట్ట గున్నాధరావు నమ్మి అప్పలరాజు ముసలయ్య వివిధ సంస్థల నుండి అధిక సంఖ్యలో పెన్షనర్స్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వేసవిలో ప్రజలు దాహం తీర్చేందుకు రెడ్ క్రాస్ సొసైటీ మరియు విశాఖ డైరీ సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు, ముందుకొచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వేసవికాలం అంతా చలివేంద్రం నిర్వహిస్తారని, విశాఖపట్నం కలెక్టరేట్ లోప్రతి సోమవారం స్పందన కార్యక్రమానికి 100 నుంచి 200 మంది అర్జీదారులు స్పందనకు వస్తారని, వారిని దృష్టిలో ఉంచుకుని వారికి భోజనం కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో కూడా చలివేంద్రం ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,విశాఖ డైరీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రజలకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. ఎస్ విశ్వనాథన్, డి ఆర్ ఓ శ్రీనివాసమూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, రెడ్ క్రాస్ సొసైటీ మెంబెర్ ఎస్. కె.ఎల్.రావు, విశాఖ డైరీ మార్కెటింగ్ మేనేజర్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# 21వ వార్డులో ప్రచార భేరీ




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, నిరంకుశ మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని బిజెపిని గద్దె దించాలని సిపిఎం పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి. ఇందిరా, జిల్లా కోశాధికారి గొర్లి. వెంకటరమణ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు నశించాలని సిపిఎం సిపిఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా, గురువారం పార్వతీపురం పట్టణం 21 వ వార్డులలో గల ఎస్.ఎన్.పి కాలనీలో రాజకీయ ప్రచారభేరి కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలపైన, దేశ సమైక్యత, సమగ్రత, రాజ్యాంగ విలువల పరిరక్షణకి పోరాడాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలు, రోడ్లు, విమానాలు, ఓడరేవులు, విశాఖ స్టీల్ ప్లాంట్ తదితర సంస్థలను ప్రేవేటుపరం చేస్తూ మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తుందని, కనీసం రాష్ట్రంలో గల వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు కూడా ప్రశ్నించకుండా బిజెపికి ఊడిగం చేస్తుందని, ఈ ద్వంద విధానాలను వ్యతిరేకించాలని అన్నారు. బిజెపి అధికారం చేపట్టినప్పటి నుండి నిత్యవసర వస్తూ ధరలతో పాటు, గ్యాస్, పెట్రోల్ ధరలు పెరుగుతూనే ఉందని తెలిపారు. కరోనా వ్యాప్తి నుండి ఈ నాటి వరకు ప్రజల యొక్క జీవన పరిస్థితులు సామాజికంగా, ఆర్థికంగా అతలాకుతలం అవుతుంటే, మోడీ ఇచ్చే రాయితీల వల్ల అంబానీ, అధాని ఆస్తుల స్థాయి దేశంలోనే రెండో స్థానానికి చేరిందని, బిజెపి, మోడీ పాలన కేవలం కార్పొరేట్ సంక్షేమం కోసమే తప్ప, దేశ రక్షణ కొరకు గాని, ప్రజల సంక్షేమం కొరకు గాని లేదని వాపోయారు. రాబోయే ఎన్నికలో బిజెపితో పాటు చట్ట సభలో మద్దతు తెలుపుతున్న రాష్ట్ర పార్టీలను కూడా వ్యతిరేకించాలని కోరారు. 27 న పార్వతీపురంలో జరిగే బహిరంగసభలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు రెడ్డి శ్రీదేవి, పి. రాజశేఖర్, మరియు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# 35 లక్షల రూపాయలతో పాండవుల చెరువు అభివృద్ధి



రావికమతం, (విశాఖ సమాచారమ్): అమృత సరోవరంలో భాగంగా ఎంపికైన బుచ్చయ్యపేట మండలం,వడ్డాది మేజర్ పంచాయతీ లో పాండవుల చెరువును ఉపాధి హామీ చట్టం కింద 35 లక్షలు రూపాయలతో సుమారు 45 ఎకరాలు విస్తీర్ణంలో గల పాండవుల చెరువును అభివృద్ధి చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా జడ్పీటీసీ ల ఫోరం అధ్యక్షులు, స్థానిక జడ్పీటీసీ దొండా రాంబాబు విలేకర్లకు తెలిపారు.గురువారం ప్రభుత్వ విప్,అనకాపల్లి జిల్లా వైస్సార్ సీపీ అధ్యక్షులు కరణం ధర్మశ్రీ ఆదేశాలుతో జడ్పీటీసీ దొండా రాంబాబు ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఎటువంటి వ్యవసాయ పనులు లేని నేపథ్యంలో పంచాయతీలో వున్నా సుమారు 600 మంది కూలీలకు 6 నెలలు పాటు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టం అన్నారు పాండవుల చెరువును సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు చెరువు చుట్టూ ప్రక్కల మొక్కలు నాటించి పార్క్ గా తీర్చిదిద్దుతానని జడ్పీటీసీ దొండా రాంబాబు తెలిపారు. జంగిల్ క్లియరెన్స్, పుడీకితీత,బౌండరి నిర్మాణం,చెరువు సరిహద్దులు వెంబడి మొక్కలు పెంపకం చేపట్టినున్నారు.

చెరువు ఆక్రమణదారులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి చర్యలు తీసుకుంటాం అన్నారు ఈ చెరువు చుట్టు 1000 కొబ్బరిమొక్కలు వేసి మధ్య మధ్యలో బల్లలు కూడా ఏర్పాటు చేసేవిదంగా ప్రతిపాదనలు తయారు చేసాం అన్నారు.ప్రక్కన వున్నా బ్రిడ్జి నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి మోటర్లు ద్వారా ఈ చెరువులో నీరు నిల్వ ఉండేవిదంగా ఇప్పటికే ఈ విషయం జిల్లా పరిషత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు జడ్పీటీసీ దొండ రాంబాబు తెలిపారు..ఈ చెరువు అభివృద్ధి అధినికికరణకు సహకరించిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ,జడ్పీటీసీ దొండా రాంబాబును స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అభినం దిచారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఆనంద్, ఎంపీటీసీలు కోరుకొండ రమణ,ఇంటి అప్పారావు, విఆర్పి మంచాల గోవింద,మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతల శంకర్రావు,వార్డ్ మెంబెర్ అయ్యన్నదొర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నూకంబిక మహోత్సవంలో అనకాపల్లి ఎంపీ దంపతులు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గం ఎస్ రాయవరం గ్రామంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి గంధమావాస్య మహోత్సవంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు పాల్గొన్నారు. ముందుగా ఎంపీ దంపతులను కమిటీ సభ్యులు సాదరంగాఆహ్వానించి వారిచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారద , ఎస్ రాయవరం వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు బొలిశెట్టి గోవింద్ , కొణతాల శ్రీనివాసరావు , ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు




VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488